# హాస్యానందం

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

22వ నవ్వుల వసంతం

సంపూర్ణ హాస్య మాసపత్రిక

మార్చి-2025

₹25



౨౦౨౫
బంగార్తల్లి పురస్కారం

పాలపర్తి రాజగోపాల్,
ఉమాదేవి స్మారక
ఉగాది కొసమెరుపు
మినీ హాస్య కథల పోటీ ఫలితాలు

NCCF విశాఖపట్టణం వారు
నిర్వహించిన
కార్టూన్ పోటీ ఫలితాలు

భూమ్మీద మానవులు లేకపోతే?
అంశంతో నిర్వహించిన
కార్టూన్ పోటీ ఫలితాలు

# ఆహ్వానము



మా మాతృమూర్తి
దివ్యశ్రీ జంబువతి గారిని స్మరిస్తూ
ప్రతి ఉగాదికి హాస్యానందం అందించే
వార్షిక పురస్కారం

## బంగారుతల్లి పురస్కారం

10,000 రూపాయల నగదు బహుమతి, జ్ఞాపిక, సన్మాన పత్రం

బంగారుతల్లి పురస్కారం-2025 స్వీకర్త
ప్రచురణ రంగంలో రెండు దశాబ్దాల ప్రతిభ
**శ్రీమతి కోటగిరి ఆశాజ్యోతి గారు.**



ఇంకా ఈ సభలో...



పాలపర్తి రాజగోపాల్,
ఉమాదేవి స్మారక
ఉగాది కొసమెరుపు
మినీ హాస్య కథల పోటీలో
విజేతలకు బహుమతి
ప్రదానం!

NCCF విశాఖపట్టణం వారు
నిర్వహించిన
కార్టూన్ పోటీలో
విజేతలకు బహుమతి
ప్రదానం!




అంశంతో నిర్వహించిన
కార్టూన్ పోటీలో
విజేతలకు బహుమతి
ప్రదానం!

### ముఖ్య అతిథులు

**శ్రీ ఆర్. మల్లికార్జునరావు,** డైరెక్టర్, క్రియేటివ్ అండ్ కల్చరల్ కమీషన్, ఆంధ్రప్రదేశ్
**డా॥ జి.కృష్ణవేణి,** ప్రిన్సిపాల్, కె.బి.ఎన్.కళాశాల, విజయవాడ
**డా॥ కావూరి సత్యవతి,** సాహితీవేత్త విజయవాడ
**డా॥ రామరాజు శ్రీనివాసరావు,** చైర్మన్, రామరాజు ఫౌండేషన్, గుంటూరు
**శ్రీ లంక లక్ష్మీనారాయణ,** అధ్యక్షులు, యువకళావాహిని, హైదరాబాద్
**శ్రీ పాలపర్తి శ్రీకాంత శర్మ,** కథల పోటీ నిర్వాహకులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణ,** హాస్యానందం ఆత్మబంధువు
**శ్రీ పి.వి.రామశర్మ,** ప్రముఖ కార్టూనిస్టు

మార్చి 23 2025

వేదిక:
కె.బి.ఎన్. కాలేజి
ఆడిటోరియం,విజయవాడ
సమయం: సా॥ 6గంటలకు

కె.బి.ఎన్ కాలేజి అభినందనలతో...

సభానంతరం విందు

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

జీ'వనం'లో నవ్వు నవ వసంతం

# హాస్యానందం

మార్చి-2025

22వ సంవత్సరం
249 వ సంచిక

ముఖచిత్రం: వసంతకన్య


Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : 9849630637
email: **hasyanandam.mag@gmail.com**
web: **www. hasyanandam.com**


*Full Pillar* : Bnim

*Cartoon Feature Editor*: Bachi

*Creative Team*

Dr. K.Ramakrishna, Bachi
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar,
GopalKrishna, Gandhi, Nagisetty,
Bomman, Dayakar, Sangram, Krishna

*D.T.P:* P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:* Surya

*Publisher& Editor-*
*Ramu.P*

*Well Wishers:*

Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Gudibandi Venkata Reddy
Dr.V.V.Rama Kumar

*Prize Sponsers*

K.V.V.Satyanarayana,
*Cartonist* JSR
K.Sundaresayya &
Satyavathi
Md.Raj Mohammed
Nimmi Madhubala
Mallika, Lakshmi
G.Venkat Reddy,
Srikanth sarma,
NCCF

| సంవత్సర చందా-రూ.300/- (పోస్టల్ చార్జీలు ఉచితం) | 2 సంవత్సరాల చందా-రూ.600/- (పోస్టల్ చార్జీలు ఉచితం) |
|---|---|

**జీవిత చందా- రూ.5000/-లు**

Gpay *or* Ppay # 9849630637

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.



Smile in Every Page...Satisfaction in Every Smile

## పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక ఉగాది మినీ హాస్య కథల పోటీలో బహుమతి పొందిన కథలు

### విశిష్ట బహుమతి పొందిన కథలు


| | | |
|---|---|---|
| అయ్యో ఏఐ | -వసుంధర | -30 |
| అప్పు తప్పు కాదు | -వర ముళ్ళపూడి | -31 |
| చరణదాసి | -దేశరాజు | -32 |
| ఆనందో బ్రహ్మ | -కె.ఎన్.వి. ఆంజనేయులు | -33 |
| సౌందర్య రహస్యం | -పి.వి.శేషారత్నం | -34 |
| ఛీ, పాండి...మీరు మరీను! | -సి. యమున | -35 |
| కిటుకు | -తాత మోహనకృష్ణ | -36 |
| అలవాటు-గ్రహపాటు | -ఘటికాచలరావు | -37 |
| జై మాతాజీ! | - పి.వి.రామశర్మ | -38 |
| అన్యోన్యం | -లక్ష్మీ గాయత్రి | -39 |


### ప్రత్యేక బహుమతి పొందిన కథలు


| | | |
|---|---|---|
| రిటర్న్ గిఫ్ట్ | -డాక్టర్ ఎమ్ సుగుణ రావు | -40 |
| ఆవిడ మా ఆవిడ కాదు | -ఓట్ర ప్రకాష్ రావు | -41 |
| కక్కుర్తి | -గంగాధర్ వడ్లమన్నాటి | -42 |
| బోల్తా కొట్టిందిలే బుల్ బుల్ పిట్ట | -కె.వి.సుమలత | -43 |
| సం'తాపం' | -చలపాక ప్రకాష్ | -44 |
| విలువలు | -తులసి బాలకృష్ణ | -45 |
| పులి - మేక | -వాసం నాగరాజ్ | -46 |
| సహజ వైద్యం | -చయనం అరుణాశర్మ | -47 |
| చురక | -తెలికిచెర్ల విజయలక్ష్మి | -48 |
| 'పూల' రంగడు | -డి.వి.డి.ప్రసాద్ | -49 |

యన్.సి.సి.యఫ్ కార్టూన్ పోటీ ఫలితాలు 16

'భూమ్మీద మానవులు లేకపోతే' కార్టూన్ పోటీ ఫలితాలు 20

**వ్యాసాలు**

| | | |
|---|---|---|
| విశ్వావసునామ సంవత్సర గ్రహచారాల ఫలితాలు | -కండ్లకుంట శరత్‌చంద్ర | -7 |
| కార్టూనిస్టులను ప్రతి ఒక్కరూ గౌరవించి ఆదరించాలి! | -డా॥కె.వి.రమణ | -23 |

**సీరియల్**

| | | |
|---|---|---|
| కొంగుచాటు కృష్ణుడు | -యండమూరి వీరేంద్రనాథ్, యర్రంశెట్టి శాయి | -12 |

**శీర్షికలు**

| | | |
|---|---|---|
| వాక్చిత్రం | -సుధామ | -10 |
| తెలుగా మజాకా?! | -డాక్టర్ కప్పగంతు రామకృష్ణ | -18 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |


### ఈ సంచికలో కార్టూనిస్టులు

- జయదేవ్
- సరసి
- రామ్‌శేషు
- ప్రసిద్ధ
- బాచి
- అరుణ్
- ప్రసాద్ కాజ
- శ్రీధర
- శేఖర్
- పద్మ
- ప్రేమ్
- శేఖర్‌బాబు
- ఐఎన్ఆర్
- శిరి
- గోపాలకృష్ణ
- కృష్ణ
- బొమ్మన్
- శాయికృష్ణ
- చక్రవర్తి
- శేఖర్‌బాబు
- నాగిశెట్టి
- శర్మ
- ఎన్.ధీరజ
- శేషిరెడ్డి
- ప్రణు
- తోపల్లి ఆనంద్
- శ్రీధర్
- తోపల్లి ఆనంద్
- శ్రీనివాస్
- బీవీఎస్
- మణి
- శ్రీకుమార్
- డేవిడ్
- అత్తలూరి
- రవిశంకర్
- వర్చస్వి
- ఓంకార్
- రాగతిరమ




### కార్టూన్ శీర్షికలు




| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -14 |
| ఈ నెల దినం | -రామ్‌శేషు | -14 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -15 |
| నవ్వేమందు | -ప్రసిద్ధ | -15 |
| నెల నెలా నవ్వుల వెన్నెల | | -24 |


**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

# హాయ్‌...సానందంగా...







**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు... సన్నిహితులకు ఉగాది శుభాకాంక్షలు!**

**స్వభాను** ఉగాదితో మొదలయినా హాస్యానందం ప్రయాణం...
క్రోధి ఉగాదికి 22 వసంతాలు పూర్తి చేసుకుని...23వ వసంతంలోకి
అడుగుపెడుతున్న ఈ గమనానికి గమ్యం పాఠకులు తృప్తే!
ఎందరో ఆత్మీయుల ఆశీస్సులే హాస్యానందం ఉన్నతికి కారణం!
ఈ సందర్భంగా వారిని గుర్తు చేసుకోవలసిన బాధ్యతగా భావిస్తున్నాను.
డా॥కె.వి రమణగారు, శ్రీతనికెళ్ళ భరణి, శ్రీఎల్బీశ్రీరామ్, శ్రీబ్నిం,
డా॥సుదర్శన్, డా॥యండమూరి వీరేంద్రనాథ్, శ్రీమల్లాది వెంకటకృష్ణమూర్తి,
శ్రీ టి.శ్రీనివాసు,సెక్రెటరీ,కె.బి.ఎన్.కాలేజి, డా॥ కప్పగంతు రామకృష్ణ,
శ్రీ కె.వి.వి.సత్యనారాయణ, శ్రీబాచి... ఇంకా మన రచయితలు, రచయిత్రులు,
చిత్రకారులు, కార్టూనిస్టులు, పత్రికా చందాదారులు, ఏజెంట్లు...
వీరందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.
ముఖ్యంగా జీవితచందా ప్రకటించగానే వందమంది ఇచ్చిన నైతిక బలం
మరువలేనిది. వీరందరి నమ్మకమే నా ప్రయాణానికి ఇంధనం!
ఇన్నేళ్ళలో ఎప్పుడూ పత్రికలో కథల గురించి గానీ, కార్టూన్ల గురించిగాని లోటు
లేకుండా చేయూతనిచ్చిన సహృదయులకు ధన్యవాదాలు!
సకాలంలో పత్రిక రావడానికి ముఖ్యకారకులైన మా 'రెయిన్‌బో' ప్రెస్ అధినేత
శ్రీనరేంద్రగారికీ ప్రత్యేక కృతజ్ఞతలు.
ప్రచురణ రంగంలో సేవ చేస్తున్న మహిళలకు ప్రతియేట ఉగాది సందర్భంగా
మా మాతృమూర్తి దివ్యశ్రీ శ్రీమతి జంబువతి పేరిట **'బంగార్తల్లి పురస్కారం'**
ఇవ్వటం నేను పొందుతున్న మరో ఆనంద క్షణాలు!
నా ఈ ప్రయాణం సాఫీగా సాగడానికి ఎల్లప్పుడూ నన్ను
ప్రోత్సాహించే నా సహధర్మచారిణి 'భవాని' కి
నా ప్రేమపూర్వక కృతజ్ఞతలు.
అందరి అభిమానాన్ని, నమ్మకాన్ని కాపాడుకోవడానికి
మరింత శ్రద్ధతో పత్రికని రూపొందిస్తానని మనవి
చేసుకుంటున్నాను.
అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...









✦ **కామేష్,కార్టూనిస్టు, హైదరాబాద్**

**హా**స్యానందం ఫిబ్రవరి సంచికలో కార్టూనిస్టు శ్రీ ఎ.మురళీధర్ గారి ' బ్లేడుతో పెన్సిల్ చెక్కు కోవాలి....చెయ్యి కోసుకోకూడదు' లో వెలిబుచ్చిన అభిప్రాయం కార్టూనిస్టులు అందరూ గమనించి విశ్లేషించు కోవాలని కోరుకుంటున్నాను. యువ కార్టూనిస్టులు, చేయి తిరిగిన కార్టూనిస్టులు మురళీధర్ గారు చెప్పినట్టుగా AI ని గురువుగా గుర్తించి అందులోని ప్రత్యేకతలు గమనించి వారి వారి కార్టూన్ డ్రాయింగ్‌ను మరింత మెరుగు పరుచుకోవాలే గానీ కష్టపడకుండా కుంచె తిప్పకుండా అద్భుతమైన కార్టూన్లు గీసేయాలని ఆశ పడకూడదు. మీకు మాత్రమే వచ్చిన కార్టూన్ కళను భగవత్ ప్రసాదంగా భావించి కుంచెకు విరామం ఇవ్వకూడదని, మీదైన గీతలను AI మత్తులో పడి విస్మరించ కూడదని నా అభిప్రాయం. తోటి కార్టూనిస్టులకి సరిఅయిన దిశా నిర్దేశం చేసిన మురళీధర్‌గారి అభిప్రాయంతో ఏకీభవిస్తూ... మురళీధర్ గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

✦ **కె.వి.రమణా రెడ్డి, హైదరాబాద్**

**శ్రీ** కె.వి.రమణాచారిగారు ఎందరికో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందించారు. వారి సేవ గుణం నచ్చి తిరుమల శ్రీ వేంకటేశ్వరుడు తనకూ సేవ చెయ్యమని పిలిపించుకున్న గొప్ప వ్యక్తి శ్రీ కె.వి.రమణాచారిగారు. శ్రీరమణాచారిగారి గురించి ఎంత చెప్పినా తక్కువే. వారికి ఆ వేంకటేశ్వరుని ఆశీస్సులు నిండుగా ఉండా లని కోరుకొంటున్నాను.

✦ **పి.వి.పద్మావతి మధు నివ్రితి, సికింద్రాబాద్**

**ర**మణాచారి (ఐ.ఎ.ఎస్) గారు ఇతరులకు మేలు చేసి, అభివృద్ధి -సంతోషం-సౌభాగ్యం-ప్రశాంతత ఇచ్చి ఆనందం చెందుతారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలో వారు ఏర్పాటు చేసిన ఆనంద నిలయం, శ్రీవేంకటేశ్వర ఆలయం, మామిడి తోట, వృద్ధాశ్రమం)కు హాట్స్ ఆఫ్. ఔను, మానవ సేవయే మాధవ సేవ. వారికి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు వారికి అన్ని మంచిలు సమకూర్చు గాక. అక్కడ అనాధాశ్రమం కూడా నడపాలని రమణ గారికి మా విన్నపం. ఇలాంటి మహాశయులు - ఆపద్బాంధవులు-దేవదూతలు 125 యేళ్ల బ్రతకాలి. వీరిని కేంద్రప్రభుత్వం ఆన్లైన్ సలహాదారుడుగా పెట్టుకుంటే దేశానికి బహు ఉపయోగం.

✦ **శ్రీలేఖ పి.ఎస్.,హైదరాబాద్**

**'బ్లేడ్** తో పెన్సిల్ చెక్కుకోవాలి... చెయ్యి కోసుకో కూడదు' సబబే. AI వల్ల లాభాలు మాత్రమే ఉండాలి. ఎవ్వరికి ఉపాధి పోవద్దు. కార్టూనిస్టులు కూడా AI తో వారి పనిని ఇంకా మెరుగు పరుచుకోవాలి కానీ దానికి బానిస కాకూడదు. మురళీధరగారికి అభినందనలు.

✦ **కె.మనోహర నాయుడు, తిరుపతి**

**ఫి**బ్రవరి హాస్యానందం, డా॥కె.వి.రమణాచారి(తో) అనుబంధం చాలా బాగుంది. ఆ మహానుభావులు (ఎడిటోరియల్) ఎంత మందికి సహాయం చేశారో మాకు తెలుసు. కొండపాకలె అష్టాదశ శక్తి పీఠాల గురించి తెలుసుకున్నాం. మంచి విషయం ప్రచురించారు. మీ అనుబంధం ఇలా కలకాలం కొనసాగాలనికోరుతున్నాను.

✦ **ఆర్.సుమలత, విశాఖపట్టణం**

**హా**స్యానందం ఫిబ్రవరి సంచిక బాగుంది. ముఖ్యంగా సెంటర్ పేజీలో అనుబంధం చాలా బాగుంది. ఒక మహానుభావుని గురించి చక్కగా ప్రకటించారు. 'సివిల్‌డ్రస్‌లో ఉన్న శ్రీనివాసుడు' భరణిగారు అన్న ఈ ఒక్క మాటతో ఆయనేంటో మాకు తెలిసింది. ఈ సంచికలో ప్రచురించిన ఎఐ ఆర్టికల్ చాలా బాగుంది. వేలం వెర్రిగా ఏదీ చేయ కూడదు అన్న వ్యాసకర్త మాటలు శిరోధార్యం. ఇక తెలుగా మజాకా! శీర్షిక చాలా బాగుంది. మనం తెలుగులో చేస్తున్న పొరపాట్లు కథా రూపంలో చక్కగా వివరిస్తున్న రామకృష్ణగారికి కృతజ్ఞతలు.


**ప్రముఖ సాహితీవేత్త మామిడిపూడి రామకృష్ణయ్యగారి స్మారకంగా విశాలాక్షి సాహిత్య మాసపత్రిక నిర్వహణలో...**

## కార్టూన్ల పోటీ

ఇంకేమైనా వివరాలు కావాలనుకుంటే 8008562742 మెసేజెస్ ద్వారా మాత్రమే సంప్రదించండి

| | |
|---|---|
| మొదటి బహుమతి | రూ.6000/- |
| ద్వితీయ బహుమతి | రూ.5000/- |
| తృతీయ బహుమతి | రూ.4000/- |
| చతుర్ధ బహుమతి | రూ.3000/- |
| పంచమ బహుమతి | రూ.2000/- |
| 30 ప్రత్యేక బహుమతులు | రూ.1000/- (ఒక్కొక్కటి) |

నియమ నిబంధనలు....

✦ ఒక్కొక్కరు రెండు కార్టూన్లు పంపవచ్చును.
✦ స్త్రీలను, వికలాంగులను, సమాజ కట్టుబాట్లను కించపరిచే కార్టూన్లు వద్దు
✦ A4 సైజులో గీసి 300లో స్కాన్ చేసి మెయిల్ చెయ్యాలి
✦ సాధారణ ప్రచురణకు మరికొన్ని స్వీకరిస్తాము. తుదినిర్ణయం పత్రిక యాజమాన్యందే. వాదోపవాదాలకు తావు లేదు

కార్టూన్లు చేరాల్సిన చివరి తేదీ 30.03.2025

పంపవలసిన మెయిల్ ethakotas@yahoo.com




**ఈ పంచాంగం మార్కెట్‌లో దొరకదు. హాస్యప్రియత్వం సహజగుణంగా ఉన్నవాళ్ళకే ఈ యోగం!**

**హాస్యానందం**
**ఆస్థాన జ్యోతిష్కులు-**
**జ్యోతిషబ్రహ్మ, భవిష్యద్రష్ట**
**'శ్రీశ్రీశ్రీ నిత్యనిష్ఠ గ్రహాంతర సిద్ధాంతి గారు'**
అంతరిక్షంలో స్థిర పడిపోయి, సీక్రేట్‌గా గ్రహాల గమనాలను గమనించి ఈ గ్రహచారాలను అందిస్తున్నారు.

**ఈ ఫలితాలను డౌన్‌లోడ్ చేసి, తెలుగులోకి తర్జుమా చేసి మనకందించినవారు:**
**కంద్లకుంట శరత్‌చంద్ర**


**అందరికీ వర్తించే గ్రహానుగ్రహాలు: ఆదాయం:** ఆర్జించినంత! **వ్యయం:** ధరలు పెరిగిన దృష్ట్యా కాస్త ఎక్కువే!
**రాజపూజ్యం:** మీ భజన బట్టి **అవమానం:** మీ ప్రవర్తన బట్టి



## మేషము

**మే**క తోకకు మేక తోకకుమేక మేకతోకా... మేక తొక తోక మెక మేక తోక మేకా!... తెనాలి రామకృష్ణుడు ఈ పద్యం ఎందుకు చెప్పాడో తెలుసుకోండి, మీ పిల్లలకు, స్నేహితులకు, ఇంట్లోని వారికి చెప్పండి. మీకు ఈ ఏడాది అంతా శుభం! ఈ సంవత్సరం వీరికి మంచి ఫలితాలు కలవు. 'నువ్వు గొట్టం' అనే వెబ్‌సైటు అనగా యూట్యూబ్‌లో వీరు, చెత్తన్నరచెత్త వీడియో పెట్టిననూ...గుప్పెడు లైకులు సంపాదించెదరు.

ఇహ ముఖ పుస్తకం అనబడే ఫేస్-బుక్ లో వీరిని ఆపడం కష్టమే! ఏది పడితే అది పోస్టు చేయకుండా మీరు గనక సోషల్ మీడియాలో మంచి పోస్టులు పెడితే, భవిష్యత్తు బాగుంటుంది. మరిన్ని సత్ఫలితములను అందుకొనుటకు వీరు ప్రతిరోజు నిద్రించే ముందు హాస్యానందం చదవవలెను. అప్పుడే నవ్వుకుంటూ, టెన్షన్స్ లేకుండా పడుకుంటారు.



## వృషభం

**ఈ** రాశి పురుషులు, బీరువాలో బట్టలు చిందరవందరగా చేయుట, అన్నం తినేటప్పుడు మెతుకులు కంచం చుట్టూ వేయుట, భార్య చెప్పేది వినకుండా, వింటున్నట్లు నటించుట, భార్య వండే వంటకు వంకలు పెట్టుట లాంటి గొప్పగొప్ప కార్యక్రమాలు చేస్తూ...భార్యల చేత దిగ్విజయంగా తిట్లు వినే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి, కాస్త క్రమశిక్షణతో ఉంటూ సంసారనౌక లాగించమని మనవి!

ఈ రాశి స్త్రీలు, కిట్టీ పార్టీ ఆటలలో డబ్బులు పోగొట్టుకొనుట, చీటీపాటలలో ఇరుక్కొనుట, ఇరుగుపొరుగు వారు కొనే వస్తువులు చూసి... వారితో పోల్చుకుంటూ డబ్బు అతిగా ఖర్చుపెట్టుట లాంటి మహత్తరమైన కార్యక్రమాలకు దూరంగా ఉంటే, మీ జీవితం చక్కగా రోస్ట్ అయిన మసాల దోసెలాగా భలే బాగుంటుంది.

ఈ యేడాది అంతా ప్రతి ఆది, బుధ వారాలలో ఆ రోజు రోడ్డు మీద కనిపించే ఓ 111 మందికి కాస్త జీడిపప్పు, కాస్త బాదం పప్పు దానం చేస్తే, అదృష్టం మిమ్మల్ని నెయ్యి జిడ్డు పట్టినట్టు పడుతుందని 'బాదామి గ్రంధరాజం' లో ఉన్నదని గుర్తు! అన్నట్టు, సికిందరాబాద్ మోండా మార్కెట్లో, డ్రై ఫ్రూట్స్ అమ్మే పెద్ద షాపు మాదే! హాస్యానందం పాఠకులకు 33% డిస్కౌంట్ ఇప్పించే బాధ్యత నాకు వదిలిపెట్టండి.



## మిథునం

Artificial Intelligence తో కాకుండా, మీ మెదడుతోనే ఆలోచిస్తే మీ జీవితం మరింత బాగుంటుందని 'శూన్యకుంభ' అనే గ్రంథంలో మా ముత్తాత చదివినట్లు మా జ్యోతిష్య గురు చెప్పారు. ఏడో ఇంట ఉన్న రాహువు వల్ల, ఈ రాశి వారికి ఈ యేడు అరటిపండు తిన్నంతటి సులభంగా అప్పులు, చేబదుళ్ళు పుడతాయి! అప్పు తీసుకున్న తర్వాత ఎగ్గొట్టి తిరగడం ఎలా అనే అంశం పై మీకు తగు సలహాల కోసం నన్ను సంప్రదించగలరు. నేనేమీ ఫీజు తీసుకోని. ఓ పది వేలు అప్పు ఇవ్వండి చాలు, చిట్కాలు చెప్తాను! రోజూ జోకులు వినండి, చదవండి, పక్క వారితో పంచుకోండి. అప్పుడు మీరు వద్దన్నా సరే మీకూ మీ పక్కవారికీ ఆరోగ్యం మెరుగుపడి తీరుతుందని... 'అపూర్వ సహస్ర శోకచ్ఛేద చింతామణి' గ్రంథంలో చదివినట్లు గుర్తు.

**గమనిక: మీరాశి ఫలితాలే కాకుండా ఇతరుల ఫలితాలు కూడా చదవటం వలన మీకు ఆనందయోగం కలుగుతుంది!**



## కర్కాటకం

ఈ ఏడాది ఈ రాశి వారు సత్ఫలిత ములలో తడిసి ముద్దైపోతారు. ఏ గడిలో ఏ గ్రహం ఉంటే మనిషి జీవితం పూర్తి సంతోషంగా ఉంటుందో, అలా ఈ రాశి వారికి కావాల్సిన గడులలో అన్ని గ్రహాలు తిష్టవేసుకొని ఉండడమే అందుకు కారణం! వీరు ఎక్కే రైలు సకాలానికి వచ్చును. వీరు ఏ సినిమాకు వెళ్ళినా ఠక్కున టికెట్ దొరుకును. వీరు రక్త పరీక్ష చేయించుకోవడానికి వెళితే, మూత్ర పరీక్ష ఉచితంగా చేస్తారు. ఈ రాశి కార్టూనిస్టులకు అన్ని పోటీలలో పుంజీడు బహుమతులు. ఈ రాశి రచయితలకు అద్భుతమైన ఐడియాలు వచ్చును. ఎంత పెద్ద గుడికి వెళ్ళినా, తోపు లాటలు లేకుండా అతిశీఘ్రంగా ఉచిత దర్శనం అవుతుంది. సంపద ప్రదర్శించకండి. ఆదాయపన్ను ఆఫీసర్లు మీ ఇంటికి ఓ చూపు చూసె దరు. సింపుల్‌గా బతకండి. సంతోషంగా ఉండండి. సరేనా!



## సింహం

ఈ యేడు మీకు మహర్దశ పట్ట బోతోంది! వీరికి ఈ యేడు ఒక చోటున, పూర్వీకులు దాచి పెట్టిన సంపద దొరక బోతోంది! ఆ ప్రదేశం ఎక్కడుందో కూడా పంచంగంతో లెక్కలు వేసి చూసాను. దాన్ని కనుక్కోవాలో టెక్నిక్కుల కోసం ముందస్తు అపాయింట్మెంట్ తీసుకుని, ఒక చేతిలో పాతికవేలు, ఇంకో చేతిలో పది కిలోల చిరుధాన్యాలతో నన్ను సంప్రదించండి. ఈ రాశి వారికి, ఎండాకాలంలో ఉక్కపోత, వర్షాకాలంలో ముక్కు నుండి ప్రవాహం, చలికాలంలో వణుకుడు... వస్తాయని, సప్తమ స్థానంలో ఉన్న శని చెప్పకనే చెప్తోంది. హాస్యానందం చదివి, హాయిగా నవ్వు కుంటూ కాలం గడిపితే ఆరోగ్యం మీ స్వంతమవుతుంది. నలుగురికి నవ్వులు పంచే కార్యక్రమం చేపట్టండి. మీకు అన్ని విధాల శుభం.



## కన్య

ఈ రాశి వారికి ఫేస్ బుక్ గండం ఉంది, ఫేస్ బుక్ వాడకం తగ్గించి, పుస్తక పఠనం పెంచాలి. వాట్సాప్ దెయ్యం పట్టుకునే అవకాశం ఉంది. ఈ దెయ్యం మీ కాలాన్ని గుటకాయ స్వాహా చేయును. కాబట్టి, ఎంతవాడాలో అంతే వాడండి. ఈ సంవత్సరపు గోచారం ప్రకారం, వీరు సినిమాకు వెళితే ఇంటర్‌వెల్‌లో అంత సులభంగా వీరికి టాయ్‌లెట్లు దొరకదు. ఈ రాశివారు బయటి ఫుడ్ తినకండి. అంటే, తినాలనిపిస్తే, బయటి ఫుడ్ ఇంటికి తెచ్చుకొని తినమని కాదు. ఇంట్లో చేసుకు తినమని అర్థం! కారం గండం ఉంది! కూరల్లో కారం తగ్గించి, మాటల్లో మమ కారం పెంచాలి. ఈ రాశి పురుషులకు డబ్బు గండం మెండుగా ఉంది. మీ అకౌంట్ పూర్తిగా మీ భార్యలకు అప్పగించండి. వారు ఎంత డబ్బు ఇస్తే, అంత డబ్బు మాత్రమే ఖర్చుపెట్టుకోవాలి.



## తుల

ఈ రాశి వారికి కవిగండం ఉంది! కవులు కాని కవులతో స్నేహం చేయుట వల్ల, ఈ రాశి వారు మైగ్రేన్ వ్యాధి రాగలదు...కావున అటువంటి వారి నుండి తప్పించుకొని, ఆరోగ్యంగా ఉండండి. తూర్పు వైపుకు తిరిగి ప్రతి రోజూ దండం పెడితే, పశ్చిమం వైపు నుండి తీపి కబురు అందుతుంది. ఈ రాశి విద్యార్థులు, సగం తెలుగు-సగం ఇంగ్లీషు కాకుండా... సాధ్యమైనంత వరకు తెలుగులో గనక మాట్లాడితే సరస్వతిదేవి మిమ్మల్ని అనుగ్రహించగలదు. ఈ రాశి వారు బయటి ఫుడ్ తినకండి. అంతగా తినాలనిపిస్తే, బయటి ఫుడ్ ఇంటికి తెచ్చుకొని తినండి. ఈ రాశి పురుషులు మాఘమాసంలో ఒక శుభవార్త వినాలను కుంటే... ఉగాది నాడు, లీటరు ఉగాది పచ్చడి తాగండి.(ఎందుకైనా మంచిది, వాటర్ ట్యాంకులో నీళ్ళు ఉన్నాయో లేవో చూసుకోండి.)



## ధనుస్సు

వీరు సినిమా రంగంలో రాణించ దరు. అనగా సినిమా టికెట్లు అమ్ము కొనుట, సినిమా వారిని నిత్యమూ సోషల్ మీడియాలో నిందించుట... ఇలాంటివన్నమాట. ఈ యేడు, ఈ రాశివారు ఒకచిన్న వ్రతం చేస్తే చాలు... స్త్రీలు పట్టిందల్లా బంగారమే! సెల్-ఫోన్-ఉపవాస దీక్ష అని మా తాతముత్తల కాలం నాటి నుండీ దానికి పేరు. వారంలో ఒక రోజంతా సెల్-ఫోనును మీ బీరువాలో గానీ, అల్మెరాలో కానీ, లేదూ ఒక డబ్బాలో కానీ పెట్టి...ఇక దాన్ని 24 గంటల పాటు ముట్టకూడదు! సెల్-ఫోను బదులుగా.. పిన్నలు,పెద్దలు,స్త్రీలు,పురుషులు అనే తేడా లేకుండా...ప్రతి నెలా 'హాస్యానందం' అనే తెలుగు హాస్య పత్రికను పత్రికను విధిగా చదవాలని.. పండితోత్తముల ఉవాచ!



## వృశ్చికం

ఈ రాశి వారికి ఈ యేడు, ఊహించని విధంగా భారీ ఆస్తి దక్కడం ఖాయం. ఆ ఆస్తి, వీరి మామగారి అత్తగారి పెద నాన్నగారి మూడో బావమరిది గారి బాబాయి యొక్క తోడల్లుడి పిన్నిగారి కూతురు యొక్క అత్తగారి అక్కకు వేలు విడిచిన అత్తగారి నాన్నగారి ద్వితీయ కళత్రము యొక్క మూడో కూతురు భర్త యొక్క రెండో చెల్లెలి మామగారి తమ్ముడి నుండి వస్తుంది! ఆయనె వరో, ఎక్కడుంటాడో గూగుల్‌లో వెతకండి. ఈ రాశి వారి పొలంలో అనారోగ్యాన్నిచ్చే పంట పండే అవకాశం ఉంది. పక్కవారి పొలంలో ఆరోగ్యాన్నిచ్చే పంట పండుతుంది. మీ పొలంలో కూడా ఆరోగ్యాన్నిచ్చే పంట పండాలంటే...ఆర్గానిక్ వ్యవసాయం చేయమని, పురుగుల మందులు, రసాయనాల వాడకం తగ్గించమని చంద్రుడు సెలవిస్తు న్నాడు. వీరి ఇంట్లో పచ్చళ్ళకు బూజు పట్టే ఛాన్స్ ఉంది.



మకరం

**ఈ** రాశి స్త్రీలు, ప్రతి శని, ఆది వారాలలో చిరునవ్వుల వ్రతం చేస్తే... వారి భర్తలు కరుణించి,క్రెడిట్ కార్డు లను, డెబిట్ కార్డులను పూర్తిగా తమ భార్యల చేతుల్లో పెట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ రాశి స్త్రీని భార్యగా కలిగిన పురుషులు, ఒకవేళ తమ భార్య గనక శుక్రవారం మౌనవ్రతం చేస్తే...అది మీ మంచికోసమేనని గ్రహించి, మీ క్రెడిట్ కార్డులను, డెబిట్ కార్డులను ఆమెకు ఇచ్చినచో మీకు మంచి జరుగును. ఈ సంవత్సరం ఈ రాశి పురుషులు, స్నేహితులు చెప్పేది వినాలో లేక బంధువులు చెప్పేది వినాలో తెలియక, ఆలోచించే లోపు వచ్చే యేడాది వచ్చేస్తుంది. ఇంత నిదానంగా నిర్ణయాలు తీసుకోవడానికి కారణం మందగమనుడైన శని మరింత నెమ్మదిగా కదలడమే! అన్ని సమస్యలకి ఆనందంగా ఉండటమే పరిష్కారం. అందుకే హాస్యానందం కొనండి... చదవండి ... చదివించండి... మీతో పాటు నలుగురు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండెదరు.



కుంభం

**ఈ** రాశి వారు మితభాషులు, అల్ప సంతోషులు, సాధుజీవులు. కూర గాయలు బేరం ఆడకుండానే కొనేస్తారు! అవసరం ఉన్నా లేకున్నా వ్యాపార్లు బతకాలి కదా అని... ఏవి పడితే అవి ఎలా పడితే అలా కోనేసే త్యాగధనులు. తనపై వాలే దోమతో, "నీ సుఖమే నే కోరుకున్నా.." అని పాడుతూ ఓ నాలుగు చుక్కల రక్తాన్ని అదనంగా తాగింపజేసి మరీ పంపే త్యాగమూర్తులు! ఈ రాశి స్త్రీలను, ఈ యేడు డిజైనర్ చీరల షాపులు డిజైనర్ చీరల షాపులు,'రావమ్మా మహాలక్ష్మీ రావమ్మా!ఈ చీరలు కొనవమ్మా..రావమ్మా!' అని ఊరిస్తూ పిలుస్తాయి! వారి కళ్ళకు నల్ల కళ్ళద్దాలు, చెవులకు హెడ్ ఫోన్స్ పెట్టి మరీ వేగంగా అటు వైపు నుండి తీసుకెళ్ళే బాధ్యత వారి భర్తలదే! ఈ రాశి పురుషులను, ఈ యేడు వైన్ షాపులు..'తాగండిరా మావా తాగండిరా...' అని పిలుస్తూ ఊరిస్తాయి! నయానో భయానో, అలిగో అదిలించో.. వాళ్ళు అటు వైపు వెళ్ళకుండా చూసుకునే బాధ్యత, వారి భార్యలదే. ఈ రాశి విద్యార్థులను, సినిమా థియేటర్లు... 'సినిమా సూపిత్త మావా...సినిమా సూపిత్త మావా..రండహే" అని లాగుతుంటాయి. నచ్చజెప్పో,బతిమాలో,ఆధునిక తాయిలం ఏదైనా చూపించో..వాళ్ళు అటు వైపు వెళ్ళకుండా చూసుకునే బాధ్యత వారి తల్లిదండ్రులదే.



మీనం

**ఈ** రాశి పురుషులకు బనీన్లు, డ్రాయర్లు ఈ యేడు 50% డిస్కౌంట్‌తో లభించి తీరగలవు. ఈ రాశి స్త్రీలకు ఈ యేడు వాట్సప్‌లో 'కొత్త చీరల గ్రూపులు', 'పాత టివి సీరియళ్ల ఫ్యాన్స్ గ్రూపులు' లాంటి ఎన్నెన్నో కొత్త గ్రూపు లలో చేరే సదవకాశం ఉన్నది. ఈ యేడు వీరికి మిశ్రమ ఫలితా లున్నాయి. జలుబు చేస్తే ఎవరికైనా సరే కనీసం ఏడు రోజులు ఉంటుందని పెద్దల ఉవాచ! కానీ, వీరికి జలుబు చేస్తే, ఆశ్చర్యంగా వారం రోజులలోనే తగ్గుతుంది. ఆ వారంలో ఆఫీసులో బండెడు చాకిరీని తప్పించుకునేందుకే అలా జరిగిందని గ్రహించండి. వీరికి దగ్గు వస్తే, కేవలం నాలుగు రోజులలో తగ్గును. ఆ నాలుగు రోజులు మీరు బయటకు వెళ్లకపోవడం వల్ల వేలాది రూపాయల షాపింగ్ డబ్బు ఆదా అయ్యిందని గుర్తించండి. వీరికి జ్వరం వస్తే, రెండు రోజులలోనే తగ్గును. ఆ రెండు రోజులూ ఇంట్లో పుస్తకాలు చదువుతూ పడుకోండి. ఈ రాశి రాజకీయనాయకులు సీబీఐ మామయ్యల బారిన పడరని, ఐదో ఇంట శుభదృష్టితో చూస్తున్న కేతువు నొక్కి వక్కాణిస్తున్నాడు.

## విశ్వావసు నామ సంవత్సరంలో కొన్ని ముఖ్య సంఘటనలు!

- ✦ జనాలు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను ఎక్కువగా వాడుతూ... మెదడును తక్కువగా వాడే అవకాశాలు ఉన్నాయి!
- ✦ ఈ ఏడాది కూడా భర్తలు భార్యల చుట్టూ, భార్యలు టివి సీరియళ్ళ చుట్టూ, భూమి సూర్యుని చుట్టూ, ప్రపంచం భారతదేశం చుట్టూ తిరుగును.
- ✦ ఎండాకలంలో భీకరమైన ఎండ, చలి కాలంలో ఘోరమైన చలి తప్పవు. వర్షాల సంగతి వాతావరణ శాఖను అడగండి.
- ✦ ప్రపంచంలో జనాభా మరి కాస్త పెరుగుతుంది
- ✦ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దయ ఉంటే మనోళ్ళకు అమెరికా వీసాలు వస్తాయి. అక్కడి ఉద్యోగాల సంగతి మాత్రం నన్నడక్కండి.
- ✦ ఎప్పటిలాగే ప్రజలు సాహిత్యాన్ని తక్కువగా చదువుతూ...టివి ఎక్కువగా చూస్తారు
- ✦ హాస్యానందం పత్రికలో చాలామంది కార్టూనిస్టులకు బహుమతులు వస్తాయి.
- ✦ ఈ యేడాది కొత్త కార్టూనిస్టులు పుట్టుకొచ్చే అవకాశం మెండుగా ఉంది. (నేనూ వేద్దాం అనుకుంటున్నాను మరి!)
- ✦ భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో సంచలన నిర్ణయం తీసుకుంటారు. ఆ నిర్ణయం వల్ల దేశానికి మంచి జరుగుతుంది. కొందరు లబో దిబో అంటారు.

**మనవి: ఇవి హాస్యం కోసమే. ఎవరి మనోభావాలను కించపరచడం మా అభిమతం కాదు. -సం॥**




**"విష్ యూ హ్యాపీ ఉగాది" అని తెలుగువాళ్ళే శుభాకాంక్షలు చెప్పుకుంటూంటే "తెలుగెక్కడుందిరా తెలుగోడా?' అని గోదుగోదున వసంతలక్ష్మి వగచిపోదా మరి!**

**విశ్వజనీన భావనతో ఇప్పటికే మనం క్రీస్తుశకం క్యాలెండర్‌నీ, జనవరి, ఫిబ్రవరి నెలల్ని పాటిస్తున్నాం! తెలుగు సంవత్సరాల పేర్లు, తెలుగు నెలలపేర్లు వాడకంలో లేవు. ఏదో భాగ్యవశాత్తు ఇంకా తెలుగు క్యాలెండర్ అంటూ ఒకటి వుంటోంది. దానిని కూడా క్యాలెండర్ అనే అంటున్నాం గానీ పంచాంగం అనడం లేదు కదా!**

అసలు పంచాంగం అంటే తిథి, వార, నక్షత్ర, కరణ, యోగాలను చెప్పేది. తిథులు తెలుగువారికిప్పుడు అతిథులైపోయాయి.

వారం అంటూ వున్నా దానిని కనీసం ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శని కొంతలో కొంత వ్యవహరించుకుంటున్నాం! అలా చెప్పినా ఇప్పటి పిల్లలకి తెలీడం లేదు. వాళ్ళకి సండే, మండే అనే చెప్పాల్సి వస్తోంది.

నక్షత్రాలు అంటే ఆకాశంలో వుంటాయనీ, కరణం అంటే ఒకప్పటి గ్రామపెద్ద అనీ... యోగా అంటే ఓ ఆసనం అనీ చెబుతున్నారు గానీ అవి కాలగణనంలోంచి తప్పుకుని... చాన్నాళ్ళయ్యింది. ఇదే సంవత్సరం అంటే 2025 అని చెప్పుకుంటున్నాం గానీ క్రోధి నామ సంవత్సరం వెళ్ళిపోయి ఈ మార్చి 30న విశ్వావసు నామ సంవత్సరం ప్రవేశిస్తోందనీ మనకు ఉగాది అనేదే (తెలుగు) సంవత్సరాది అనీ అది చైత్రమాసం పాడ్యమితో మొదలనీ చెప్పుకునేదెవ్వరు?

మార్చి 30న ఉగాది అని 'మార్చి' అని ఇంగ్లీష్‌వాడి నెలే చెప్పుకుంటాం గానీ దానిని మార్చి చైత్రమాస ఆరంభం అని చెప్పుకోం!




మరి 'తెలుగెక్కడుందిరా తెలుగోడా?' అని ఘోషించక తప్పదు కదా!

'తెలుగునకున్న వ్యాకరణ దీపము చిన్నది' అన్నారు తిరుపతి వెంకటకవులు.

'చిన్నది' అంటే మన పిల్లలకు పడుచుపిల్ల గుర్తుకొస్తోంది కానీ మరోలా స్ఫురించడంలేదు కదా! ఛందస్సుల సర్పపరిష్వంగాలు, వ్యాకరణాల సంకెళ్ళు ఛట్‌ఫట్‌మని త్రెంచేసుకుని పురోగమిస్తున్నాం అని తల ఎగరేస్తున్నాం కానీ తెలుగుతనం కోల్పోతున్నామని అసలు తల దించుకోవాల్సిన స్థితిలో వున్నాం!

తెలుగు చదవడం, రాయడం అనే రెండు రెక్కలు విరిచేసిన పక్షుల్లా ఎం.ఏలూ, పి.హెచ్.డిలు చేస్తున్నా మన రానున్న తరం తెలుగుకు నిరక్షర కుక్షులే అవుతున్నారు మరి!

మమ్మీ, డాడీ సంస్కృతి కమ్మేసాక ... బామ్మలూ, తాతయ్యల కథలు... అటక ఎక్కాయి. అన్నట్లు ఇప్పుడు ఇళ్ళల్లో 'అటక'లు మాత్రం ఎక్కడుంటున్నాయి లెండి!

తెలుగు మాధ్యమ పాఠశాలలంటే ప్రభుత్వాలకే చిన్నచూపైపోయింది. ఇప్పుడన్నీ ఇంటర్నేషనల్ స్కూల్సే! అలా చెప్పుకుంటేనే గొప్ప!

పంతుళ్ళు, వీధిబడులు అనే పదాలే తెలియవు ఇప్పటి పిల్లలకు. పలకా, బలపం మాట సరే సరి!

అక్షరాభ్యాసాలు కూడా A B C Dలతోనే గాని ఓం, నమః, లతో కాదు. 'తెలుగు వాచకము' అన్నామనుకోండి... ఈ 'వాచకము' అంటే ఏమిటో అస్సలు తెలీదు మరి. ఏ 'వాచీ'యో 'కమ్' అంటే తక్కువై పోయిందనుకుంటారు.

'అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా!' అని కాళోజీ కవి ఆగ్రహించాడు! ఇప్పుడు ఆంధ్రా అంటే కూడా తెలుగు కాదనుకుంటున్నారు కొందరు.

అదో దౌర్భాగ్యం!

**ఏ భాషనీది ఏమి వేషమురా**
**ఈ భాష ఈ వేషమెవరికోసమురా!**
**ఆంగ్లమందున మాటలనగానె**
**ఇంత కుల్కెదవెందుకురా**
**తెలుగువాడివై తెలుగు రాదనుచు**
**సిగ్గులేక ఇంక చెప్పటెందుకురా!**

అంటూనే కాళోజీ ఆ ఆగ్రహవాక్యం పలికారు. ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కళింగాంధ్ర ఇవన్నీ ప్రాంత గుర్తింపులే కానీ అందరి భాషా 'తెలుగు' అన్న వివేచన ప్రజలలో విస్తరించాలే కానీ యాసలేవయినా భాషాంతర్భాగాలే మరి!

ఈ విశ్వావసునుండయినా ఆ విశ్వాసం వసుధైకంగా విస్తరించాలనీ... 'తెలుగెక్కడుందిరా?...' అని వెతుక్కునే దౌర్భాగ్యం విస్తరించకూడదనీ కాంక్షిద్దాం! తెలుగు చదవడం, రాయడం రాబోయే తరాలలో మటుమాయం కాకుండా జాగ్రత్త పడాల్సిందే మరి!

తెలుగును ఇంగ్లీషు లిపిలో రాసుకోవడం మానేసి తెలుగులోనే రాసుకుని చదవగలిగే సామర్థ్యం పెంచుదాం... పెంచుకుందాం!

పాము పుట్టలోనూ... తేలు మందార పువ్వులోనూ వుంటుందంటూ... 'మందార మకరంద మాధుర్యంబున దేలు' అని పోతన పద్యం ఉదహరించకూడదు కదా!

'రామునితో కపివరుండిట్లనియె' అన్న దానిని 'రాముని తోక పీకి వరుండిట్లనియె' అని చదవకూడని దశ నిలవాలి కదా!

"రావణాసురుడి ఇంటి పేరేమిటండీ?" అని పిల్లవాడు మాస్టార్ని అడిగితే – మాస్టారు తెల్ల ముఖం వేసారట! పిల్లవాడే "రావణుడి ఇంటి పేరు 'గాదె'వారండీ!" అన్నాడట.

'నీకెలా తెలుసురా?' అని మాస్టారు అడిగితే "అదేంటి సార్! పుస్తకంలోనే వుందిగా? 'రాముని చేత హతమయ్యె గాదె రావణుడు!" అని చదివి 'గాదె' అనేది ఇంటిపేరని వాక్రుచ్చాడట! అదీ తంతు మరి!

మనకు చిరాకేసినా, కోపం వచ్చినా 'హాస్యం లేదు గీస్యం లేదు'... 'ఈ రాయడాలు గీయడాలు వద్దు'... అనేస్తాం!

ఈ 'గిగీ'లు ఆ భావానికి ప్రతీకలు అని– 'నిందార్థంబున గిగీలగు" అని... అసలు వ్యారణ సూత్రమే తెలుగులో వుందని చాలా మందికి తెలియనే తెలియదు. నిజానికి చక్కని తెలుగు పదాలెన్నో వుండగా ఇవాళ మన సంభాషణల్లో అధికశాతం ఇంగ్లీషు పదాలే చోటు చేసుకుంటూ పైగా... 'సంకరం' చేస్తూ ఇంగ్లీషు తెలుగూ కలిపి 'మండేరోజు'... 'కాల్చేయండి' లాంటి... టీవీ యాంకరింగ్ భాషే తెలుగుగా స్థిరమౌతోందని ఓ బాధ! ఏం చేస్తాం?!

ఇక హాస్యానికి కూడా హద్దు వుందండోయ్!

'హాస్యంబునకు దేశకాల పాత్రంబులు లేవా?' అని అన్నదీ తిరుపతి వెంకటకవులే! అంచేత హాస్యానికయినా మన భాషను మనం కించపరుచుకుంటూ అపహాస్యం చేసుకోకూడదు!


అచ్చమైన తెలుగు హాస్యం పండించడం కార్టూనిస్టుల బాధ్యత కూడానండోయ్!

అట్టమీద 'అ' అనే అక్షరంతో రిక్షావాడి ముందు నించున్న మనిషి కార్టూన్ వేసిన దివంగత కార్టూనిస్టు 'బాబు' గుర్తున్నాడా? 'బండీరా!' అని రిక్షాని పిలవడంలోని ఆ తెలుగుతనాన్ని బాపుగారు కూడా మెచ్చారు.

అంచేత ఈ విశ్వావసు తెలుగు సంవత్సరం 'వసు' అంటే బంగారం వంటి తెలుగును పరిమళభరితంగా విశ్వవ్యాప్తం చేస్తుందని విశ్వసిద్దాం!

అందరికీ ఉగాది శుభాకాంక్షలు.





కథ-కథనం

## యండమూరి వీరేంద్రనాథ్
## యర్రంశెట్టి శాయి



# కొంగుచాటు కృష్ణుడు



**గతంలో...** మనుషుల్ని సృష్టించడం చాలా సులభమని, భర్తతో సవాలు చేసి సరస్వతి ముగ్గురు మగపిల్లల్ని, ఇద్దరు ఆడపిల్లల్ని సృష్టించింది. సరస్వతి సృష్టించిన మొదటి మనిషి పేరు మల్లెమాల బోసు. స్కూల్లో సైన్స్ టీచరు. సరస్వతి సృష్టించిన రెండోవాడు గూటాలపల్లి ఆనందరావు, అమ్మాయిల కోసం ఎన్ని వేషాలైనా వేయటానికి వెనుదీయక పోవటం అతడి చెడుగుణం. మూడోవాడు సాత్వికరావు, పరమ సాత్వికుడు! బ్యాంకులో పని. సరస్వతి సృష్టించిన రెండో అమ్మాయి రాధ. ఒకరోజు సాత్వికరావు, రాధ బస్టాప్‌లో కలుస్తారు. **ఆ తర్వాత...**

**విద్యుద్ఘాతం తగిలినట్టు అయింది మన్మథుడికి! తల్లి లక్ష్మీదేవి, పినతల్లి భూదేవి గుర్తొచ్చారు. ఇక ఆ నాటకం ఆడలేక నిర్వీర్యమై అక్కడ్నుంచి మాయం అయిపోయాడు.**

**"మీకు అసలు బుద్ధుందా? వెళ్లిన పని ఏమిటి? చేసింది ఏమిటి?" అని మొగుడిని చివాట్లు పెట్టింది రతీదేవి.**

**"వాడామాట అనేసరికి నేనింక ఏమి చేయను?" నిస్సహాయంగా అన్నాడు.**

**"అయినా ఆ సాత్విక్ ఏమిటి?... కనీస పోరాటం కూడా చేయకుండా 'వదిలేయండి- వదిలేయండి' అని బ్రతిమాలుతాడు. జానపదకథలో నాయకుడిలా పోరాడి రక్షిస్తే, ఆ అమ్మాయి ప్రేమలో పడుతుంది అనుకున్నాను." అంటూ క్రిందికి చూసి...**

"అరే. ఏం జరుగుతోంది అక్కడ?" అన్నది ఆశ్చర్యంగా.

రాధ సాత్విక్ వైపు ఆరాధనగా చూస్తూ-

"రేప్ జరుగుతూంటే 'రౌడీలతో మనకెందుకులే' అని పక్కనుంచి పోయిన వాళ్ల గురించి విన్నాను.... పోలీసు స్టేషన్లో సాక్ష్యం ఇవ్వాల్సి వస్తుందని మొహం చాటు చేసుకున్నవాళ్ళ గురించి విన్నాను... కానీ... రేప్ జరుగుతుంటే ధైర్యంగా నిలబడి, ఒక వీధి రౌడీ మనసు మార్చి మంచివాడిని చేసిన వారిని మిమ్మల్నే చూశాను." అంది తడి కళ్ళతో.

"ఛాతి మీద కొడితే ఒక రౌడీ తాత్కాలికంగా మారితే మారచ్చు కానీ, మనసు మీద కొడితే శాశ్వతంగా మనిషి మంచివాడు అవుతాడు రాధా!" అన్నాడు సాత్విక్.

రతి మన్మథులు మొహాలు చూసుకున్నారు. వేరే రకంగా అనుకున్నది ఈ రకంగా జరిగినందుకు, ఏదో రకంగా కథ సుఖాంతమైనందుకు సంతోషించారు.

రాధ అతడి వైపు ఆప్యాయంగా చూస్తూ- "మీ గురించి మొదట్లో ఏదో అనుకున్నాను. మీరు నివురు గప్పిన బొగ్గు. కంతల్లేని రగ్గు!" అన్నది విప్పారిన కళ్ళతో.

"... సానబెడితే బొగ్గు వజ్రం అవుతుంది. మరగ బెడితే నీరు ఆవిరి అవుతుంది. సాన పెడితే వజ్రం మెరుస్తుంది. మరగ పెడితే బియ్యం అన్నం అవుతుంది. కరగ బెడితే బంగారం ఆభరణం అవుతుంది..." అన్నది.

"నాన బెడితే మినప్పప్పు ఇడ్లీ అవుతుంది. ఇక పోదాం పద!" విసుగ్గా అన్నాడు మన్మథుడు.

"...ప్రేమలో పడ్డారు కదా! మన పని పూర్తయింది." అని భార్యతో సహా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

అంత సులభంగా అయితే అది దుర్గాభవాని పగ ఎలా అవుతుంది?

✦✦✦

సాత్వికరావు రెస్టారెంట్‌లోకి నడవబోతూ అప్పుడే రోడ్డు క్రాస్ చేస్తోన్న రాధ వైపు చూసి-

"హలో రాధ గారూ! హలో...రాధా...హలో..." అంటూ గట్టిగా అరిచాడు.

ఆ అరుపుకి రోడ్డు మీద పది ఆక్సిడెంట్స్ అవబోయి తృటిలో తప్పాయి.

రాధ వెనక్కు తిరిగి అతన్ని చూసి ఆనందంగా దగ్గరకు వచ్చింది.

"పదండి కాఫీ తాగుదాం!" అన్నాడు.

ఇద్దరూ రెస్టారెంట్‌లో ఓ టేబుల్ దగ్గర కూర్చున్నారు.

బేరర్ వచ్చాడు. "రెండు ఐస్ క్రీం!" అన్నాడు.

"అదేమిటి. కాఫీ అని ఐస్‌క్రీం చెబుతున్నారు?" అంది.

"ఐస్‌క్రీం అయితే మనం ఇక్కడ మరో అరగంట సేపు

కూర్చోవటానికి వీలవుతుంది కదండీ" అని నవ్వాడు.

అతడి మాటలకి ఆమె కూడా తలదించుకొని ముసిముసిగా నవ్వు కుంది. ఆ భంగిమ సాత్వికరావుకి ఎంతో ముచ్చటగా అనిపించింది. కన్నార్పకుండా ఆమె వైపే చూస్తూ ఉండిపోయాడు.

క్యాష్ కౌంటర్ పక్కన నించున్న చిలుక తత్తడి రౌతు అదే సరైన సమయం అని తలచి బాణం వేసేశాడు.

దాంతో సాత్విక రావుకి ధైర్యం వచ్చింది.

"మీ చెయ్యి ఒకసారి పట్టుకోవచ్చా?" అని అడిగాడు.

రాధ ఆశ్చర్యపోయింది. అతడు అంత సాహసం చేస్తాడనుకోలేదు. అయినా అతను అలా అడగటం కూడా బాగానే ఉంది. తల దించుకొని నెమ్మదిగా చెయ్యి ముందుకు సాచింది. అతడు ఆమె చేతిని తన చేతుల మధ్యగా తీసుకున్నాడు. ఆమె కూడా అదొక అలౌకికావస్థలో ఉన్నట్టు కనులు మూసుకుంది.

ఈ దృశ్యం చూసి రతీదేవి భర్తని అభినందిస్తున్నట్టు మెచ్చుకోలుగా భుజాన్ని తట్టింది.


రాధ చేతి చుట్టూ అతని చేతులు బిగిశాయి.

అదే సమయానికి అనంగుడు ఆమెపై మరో బలమైన బాణం వేశాడు. దాంతో ఆమెకు అల్లరి చెయ్యాలనిపించి, చూపుడు వేలి గోరుతో అతడి అరచేతి మీద సన్నగా గోకింది. సాత్వికరావుకి ఒళ్లంతా గగుర్పాటు చెందినట్టు అయింది. అదే అతడి జీవితంలో ప్రేమ పూరిత ప్రథమ స్త్రీ స్పర్శ.

ఇదంతా చూస్తోన్న ఇంద్రసతి ఒళ్ళు మండింది.

ఆమె కోరికపై ఇంద్రుడు అతనిపై వరుణాస్త్రం వేశాడు. దాంతో "వన్ మినిట్. ఇప్పుడే వస్తాను" అంటూ లేచి ఫ్రెష్-రూమ్ వైపు నడిచాడు రావు.






ఆ హోటల్ కి టాయిలెట్స్ బయట ఉంటాయి.

అతను అందులోకి వెళ్ళిన సమయానికి బ్యాంకు క్లర్కు హరిత, తన బాయ్-ఫ్రెండ్ చేతిలో చెయ్యి వేసి హోటల్ వైపు వస్తూ...

"బ్యూటీ అండ్ ది బీస్ట్ సినిమా చూశావా?" అని అడిగింది.

"అది ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చింది?" అని అడిగాడు ఆనందరావు.

"ఆ సినిమాలో హీరో పగలు ఒకలాగా... రాత్రి ఒకలా ఉంటాడు... నువ్వు కూడా బ్యాంకులో ఒకలా, బయట ఒకలా ఉంటావు. ఈ స్ప్లిట్ పెర్సనాలిటీ ఏమిటో నాకు అర్థం కావట్లేదు!" అంది.

"నాకూ అర్థం కావడం లేదు... బయటే మిటి? బ్యాంకు ఏమిటి...?" అందామనుకొని మానేశాడు.

'రసికుడైన కుర్రాడు మంచి అమ్మాయి దొరికినప్పుడు ప్లేస్ లేదని అవకాశం వదులు కోడు. మంచి ఆనందం దొరుకుతున్నప్పుడు అనవసర అనుమానాలతో మనసు కెలుక్కొని పాడుచేసుకోడు!' అన్నాడు వాత్స్యాయనుడు.

ప్రస్తుతం తను ఆమెతో చాలా హ్యాపీగా ఉన్నాడు. మిగతా స్నేహితురాళ్ళకి హరితా దేవికి తేడా ఏమిటంటే, కొందరు అమ్మాయిలు పెళ్లి చేసుకోమని బలవంతం చేస్తారు. మరి కొంతమంది ప్రౌఢలు తమకి మొగుళ్ళతోనూ, పిల్లలతోనూ వచ్చే బాధలు చెప్పుకొని మూడ్ పాడు చేస్తారు... హరిత అలా కాదు... అనవసరమైన సంభాషణలతో సమయం వృధా చెయ్యదు. రాగానే టేబుల్ టెన్నిస్ బల్ల దగ్గరికి వెళుతుంది.

ఇద్దరూ రెస్టారెంట్లోకి ప్రవేశించారు.

హోటల్ బాగా రష్‌గా ఉంది.

రాధకి దూరంగా కూర్చున్నారు.

వాళ్ళని చూసి రాధ ముఖం కోపంతో ఎరుపెక్కి పోయింది. తనని వదిలి బయటకు వెళ్లి మరోదానితో లోపలికి వచ్చిన సాత్విక రావు(!)ని చూసి వళ్ళు మండింది.

ఈ లోపులో బేరర్ ఐస్‌క్రీం తెచ్చి హరితా వాళ్ళు కూర్చున్న టేబిల్ మీద పెట్టాడు.

"ఇదేమిటి? ఎవరికి?..." అని అడిగాడు ఆనందరావు.

"మీకే సార్!" టేబిల్ మారారేమో అన్నట్టు చెప్పాడు బేరర్.

"ఆర్డరివ్వందే ఏమిటయ్యా ఇది? మీ ఇష్టం వచ్చింది మేము తీసుకోవాలా ఏమిటి? కాఫీ తీసుకురా!"

బేరర్ ఐస్‌క్రీం తీసుకెళ్ళిపోయాడు.

కాస్త దూరంలో తను ఉన్నానని కూడా పట్టించుకోకుండా అతను హరితాదేవి మీదకు వంగిపోయి మాట్లాడుతూంటే రాధకు కోపం మరింత పెరిగిపోతోంది.


ఇంతలో నలభై ఏళ్ళ వితంతువు ఒకావిడ ఇద్దరు పిల్లల్ని తీసుకొని రెస్టారెంట్లోకి ప్రవేశించింది. ఆమెను తన పాత స్నేహితురాలుగా గుర్తించి ఆనందరావు హరితతో– "మా మేనత్త వచ్చింది. పలకరించి వస్తాను!" అని చెప్పి ఆవిడ దగ్గరికి వెళ్ళాడు. ఆమె క్యాష్ కౌంటర్‌కి అవతలి వైపు పిల్లలతో కూర్చున్నది.

నలభై ఏళ్ళు వచ్చినా శరీరం నుంచి వయసు జారిపోలేదు... వెళ్లి సంభాషించటం మొదలు పెట్టాడు.

అప్పుడే ఫ్రెష్‌రూమ్ నించి వచ్చి కూర్చున్న సాత్విక

## ఈ నెల 'దినం'

**ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం-మార్చి, 3**



రావు– రాధ మొహం ముడుచుకుని ఉండటం చూసి– "వాట్ డియర్!... అలా ఉన్నావేమిటి?" అడిగాడు.

ఇంతలో బేరర్ రెండు కప్పుల కాఫీ తీసుకొచ్చి వాళ్ళ ముందుం చాడు.

"ఏయ్! ఐస్‌క్రీం తెమ్మంటే కాఫీ తెస్తావా?" అన్నాడు సాత్వికరావు.

"మళ్ళీ టేబిల్ మారారా?... మీరే కదా సార్!... ఐస్‌క్రీం తెస్తే వద్ద న్నారు."

"నేనెందుకంటాను? అయినా... ఐస్‌క్రీం ఎప్పుడు తెచ్చావసలు?"

ఒక చేత్తో తలా, మరో చేత్తో కాఫీ పట్టుకుని బేరర్ వెళ్ళిపోయాడు.

సాత్వికరావు మళ్ళీ రాధ చెయ్యి పట్టుకున్నాడు.


ఆమె కోపంగా విదిలించుకుంది.

దూరం నుంచి అది గమనించిన హరితా దేవి, "ఇలా రా!" అన్నట్టు సైగ చేసింది.

ఆమె ఎందుకు రమ్మందో అర్థం కాలేదు.

తోటి ఉద్యోగి కదా! పలకరించకపోతే బాగో దన్న ఉద్దేశ్యంతో 'వన్ మినిట్' అని రాధతో చెప్పి హరిత దగ్గరికి నడిచాడు.

అదే అతడు చేసిన పెద్ద తప్పు.




"ఎవత్తి అది?" అని గద్దించింది.

"నాక్కాబోయే భార్య! నీకెందుకు?" కోపంగా బదులిచ్చాడు సాత్వికరావు.


"నువ్వే నా ఫ్రెండు! ఇంకెవరూ లేరన్నావు!"

"నువ్వు ఫ్రెండు!... హు... పులులు ఎలుగు బంట్లతో... సింహాలు పిల్లులతో స్నేహాలు చెయ్యవు!"

"మరి మొన్న టేబిల్‌టెన్నిస్ బల్ల మీద పులికి ఈ ఎలుగుబంటే కావలసి వచ్చిందా?"

"మొన్న బ్యాంకులో కూడా ఏదో టేబుల్ అన్నావు. అసలు నీకూ టేబులుకూ ఏమిటి సంబంధం?"

దానికి సమాధానం చెప్పకుండా– "అర్థ రాత్రి వెళ్ళి దాని కొంపలో అల్లరి చేశావని ఆ రోజు బ్యాంక్‌కి వచ్చి నిన్ను పోలీసులకి పట్టిం చింది అదేగా! అప్పుడే దాన్ని లైన్లో పెట్టడం, పెళ్లి చేసుకోవడం వరకు వచ్చిందా?" అని గద్దించింది హరిత.




"వచ్చింది! అంతేకాదు... ఇంకో తొమ్మిది నెలలు ఆగితే పిల్లల్ని కనడం వరకూ కూడా వస్తుంది. మా విషయాలు నీకెందుకు? నీ పని నువ్వు చూసుకో!"

"మరి నన్నెందుకు హోటల్‌కి తీసుకొచ్చావు?.. దాన్ని చూపించడానికేగా? నాతో తెగ తెంపులు చేసుకోవడమే నీ ఉద్దేశం అయితే, దానికి ఇంత చీప్ ట్రిక్స్ అక్కర్లేదు... ఇంకా చాలా మార్గాలు ఉన్నాయి!..." అని కుర్చీ విసురుగా వెనక్కి తోసి అక్కడి నుంచి విసవిసా వెళ్ళిపోయింది.

ఆమెతో విరోధం ఇష్టం లేక వెంటబడ్డాడు.

"ఇద్దరం ఒకే బ్యాంకులో పని చేసేవాళ్ళం...మీరు నా మీద ఎందుకు ఇలా కక్ష కట్టారో అర్థం కావటం లేదు. ఒక్కోరోజు ఒకోలాగా మాట్లాడతారు. ఏమీ అనుకోకండి... మీరు ఏదైనా మెంటల్‌హాస్పిటల్లో చూపించుకుంటే బాగుం టుందని నా ఉద్దేశం...."

ఈలోగా పాత స్నేహితురాలితో మాట్లాడి వచ్చిన ఆనందరావు తన టేబిల్ దగ్గరకు వచ్చి కూర్చుని, హరిత కోసం దిక్కులు చూడసాగాడు. **(సశేషం)**

విశ్వావసు నామసంవత్సర ఉగాది సందర్భంగా **యన్.సి.సి.యఫ్** వారు నిర్వహించిన ఈ కార్టూన్ పోటీకి ఎక్కువమంది కార్టూనిస్టులు పాల్గొని ఈ పోటీని విజయవంతం చేశారు. సుమారు150 కార్టూన్లు వచ్చాయి. హాస్యానందం సంపాదకులు శ్రీరాముగారు న్యాయనిర్ణేతగా వ్యవహరించి, వీటిలో బహుమతులకు అర్హమైన పది కార్టూన్లను ఎంపిక చేశారు.

ఈ పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులందరికీ మా ధన్యవాదాలు.

ఈ పోటీ నిర్వహణకు తోడ్పాటు అందించిన హాస్యానందం పత్రిక యాజమాన్యానికి మా హృదయపూర్వక ధన్యవాదాలు.


**-టి.ఆర్.బాబు, శర్మ, లాల్**
**విశాఖపట్టణం**


# కార్టూన్ పోటీ ఫలితాలు


**యన్.సి.సి.యఫ్** విశాఖపట్టణం వారు నిర్వహించిన ఈ కార్టూన్ పోటీకి మంచి మంచి కార్టూన్లు వచ్చాయి. అయితే హాస్యప్రధానమయిన కార్టూన్లను బహుమతికి ఎంపిక చేస్తూనే, అంతర్లీనంగా సామాజిక అంశాన్ని జోడించిన కార్టూన్లను పరిగణలోకి తీసుకోవటం జరిగింది. పాల్గొన్న, బహుమతి పొందిన కార్టూనిస్టులకు అభినందనలు!

**-రాము.పి**


## 1000 రూపాయలు చొప్పున బహుమతులు పొందిన 10 కార్టూన్లు





















## బహుమతి ప్రదానోత్సవం

**మార్చి, 23 ఆదివారం, సాయంకాలం 6 గంటలకు**

**విజయవాడ వన్‌టౌన్, కె.బిఎన్.కాలేజి ఆడిటోరియంలో**

**నిర్వహించబడుతుంది.**




డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
*తెలుగు అధ్యాపకుడు, కె.బి.ఎన్ కళాశాల, విజయవాడ*
90320 44115

**ఆధునికత పెరిగిన ఇప్పటి తరంలో భాష కూడా ఎన్నో ఆధునిక పోకడలు పోతోంది. దీని వల్ల అర్థాలు మారి అనర్థాలు జరుగుతున్నాయి. తెలుగు మాట్లాడే క్రమంలో జరిగే పొరపాట్లు, వాటివల్ల జరిగే తప్పులు, వాటిని సరిచేసుకోవాల్సిన విధానాలు అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో... భాషా చమత్కారాన్ని ఉపయోగిస్తూ చేస్తున్న ప్రయత్నం ఇది.**

**ఉ**న్నట్లుండి ఎడమకన్ను అదురుతోంది.

మనసంతా ఏదో చికాకుగా, అశాంతిగా అనిపిస్తోంది. ఆదివారం కావడంతో అలా పెరట్లో వాలుకుర్చీలో సేద తీరుతున్న నాకు విషయం అర్థం కావడం లేదు. ఏం జరగబోతోందా అని ఆలోచించే లోపలే...

"ఆదివారం సెలవు కావడంతో పిల్లల గొడవకు హద్దు లేకుండా పోతోంది... లేచింది మొదలు ఒకటే అల్లరి. బాబోయ్... చెవులు చిల్లులు పడుతున్నాయి. నేను భరించలేను నాయనోయ్.... అసలు ఈ ఆదివారం కనిపెట్టినవాడిని చావగొట్టాలి... అయ్యో అయ్యో! ఓ మాట వినేది లేదు. చెప్పిన పని చేసేది లేదు. వీళ్ళని భరించడం నా వల్ల కాదు..." లీలగా వినిపించిన మాటలు... క్రమంగా డిజె సౌండ్ స్థాయికి పెరగడంతో ఒక్కసారిగా కలవరపడ్డా.


బాబోయ్! అనుకున్నంత పనీ అయ్యింది. రత్నం నావైపే వస్తోంది... ఇంతవరకూ అనిపించిన అశాంతికి కారణం దొరికేసింది.

"ఇదిగో మిమ్మల్నే!... ఎంతసేపూ కవిత్వాలూ, వ్యాసాలూ అనుకుంటూ పెన్నులు అరగదీయటం తప్ప ఇంట్లో ఏం జరుగుతోందో ఏనాడైనా పట్టించుకున్నారా?... అరే... అరే... పిల్లలు అడ్డూ అదుపూ లేకుండా అల్లరి చేస్తుంటే కాస్తంతైనా మందలిచ్చొద్దూ. ఏమన్నా అంటే నా తండ్రి, నా తల్లి... అంటూ వాళ్ళను నెత్తికి ఎక్కించుకుంటారు. మీ గారాబం చూసుకునే వాళ్ళిలా తయారవుతున్నారు... చివరకు మీరంతా ఒకటవుతారు. నేనొక్కదాన్నే ఏకాకిగా మిగులిపోతున్నా..." జారని కన్నీళ్ళను చీర చెంగుతో తుడుచుకుంటూ సూర్యాకాంతం, ఛాయాదేవి కలిసిన పాత్ర పోషిస్తూ నా నడినెత్తి మీద ఒక్కటి మొట్టింది రత్నం.

ఆ ఒక్క మొట్టికాయతో సహస్రారం నుంచి మూలాధారం వరకూ అన్ని నాడుల్లో ప్రకంపనలు పుట్టాయి.

దశాబ్దాలుగా అలవాటైన మొట్టికాయలు కావడంతో అంతలోనే తమాయించుకుని.... "నీకు అసలు విషయం తెలియడం లేదే. ఇక్కడో గొప్ప రహస్యం ఉంది. ఇలా రా!" అంటూ రత్నం చెయ్యి పట్టుకుని దగ్గరకు తీసుకుని...

"అయినా, నేనుండగా నువ్వు ఏకాకివి ఎలా అవుతావు రత్నం! అసలు 'ఏ' 'కాకి' వీ కావు. నువ్వు నా రత్నానివే... అనగానే సూర్యాకాంతం కాస్తా సిగ్గులమొగ్గ అయింది.




ఇంకా పొగుడుతానని ఆసక్తిగా కుర్చీ పక్కనే చతికిలపడింది.

"అసలు 'కాకి' అనే పదంలో ఎంత గొప్ప విషయం ఉందో తెలుసా? నువ్వు ఇందాక అన్నావే... ఏకాకిగా మిగిలిపోతున్నాను అని... ఆ పదానికి అర్థం... తనకంటూ ఏ ఒక్క మనిషీ తోడు లేకుండా మిగిలిన వ్యక్తి అని అర్థం. ఇంకా, 'కాకి' గురించి చాలా విశేషాలు ఉన్నాయి. పద్ధతిగా, ఉన్నవి ఉన్నట్లుగా చెప్పకుండా ఏవేవో మాట్లాడుతుంటే 'కాకమ్మ కబుర్లు' చెబుతున్నాడు అంటారు కదా?... జమా ఖర్చుల వివరాలు సరిగ్గా చెప్పకుండా... పొంతనలేని మాటలు చెబుతుంటే

‘కాకి లెక్కలు’ చెబుతున్నాడు అంటాం... ఏ తోడూ లేకుండా, ఒక్కడిగా ఉంటూ మరణించిన వ్యక్తిని చూసి... ‘కాకిచావు’ చచ్చాడు అంటాం... ఇందాక అన్నావే నా తండ్రి...నా తల్లీ అంటూ పిల్లల్ని గారాబం చేస్తున్నానని. ఇలా ఎవరి పిల్లలు వాళ్ళను కన్నవారికి ఎంతో ఇష్టమవుతారు. దీన్నే ‘కాకి పిల్ల కాకికి ముద్దు’ కావడం అంటారు. పిల్లలు ఇలా నానా యాగీ చేస్తూ, అరవడాన్ని ‘కాకి గోల’ చెయ్యడం అంటారు....” ఊపిరి తీసుకుని...

“ఏ కారణం లేకపోయినా... ఏమాత్రం సంబంధం లేకపోయినా, ఏమీ జరగకపోయినా మీ బంధువులు అలా అన్నారు... ఇలా అన్నారని చెబుతుంటావు కదా... ఇలా మాట్లాడే వ్యక్తుల్ని చూసే ‘లోకులు కాకులు’ అనే మాట పుట్టింది... ఎవరి కష్టాలు, బాధలు వాళ్ళవి. ఇతరులకు అవి అనవసరం!... పట్టించుకోరు కూడా!... పైగా సూటిపోటి మాటలు అంటారు. ఇలాంటి సందర్భం, మనుషుల గురించి మాట్లాడేటప్పుడు ‘ఎద్దు పుండు కాకికి ముద్దా’ అంటూ ఎద్దు మీద పడిన పుండును పొడిచే కాకితో పోలుస్తారు. మీ బాబాయివాళ్ళకు, మీ నాన్నకు మన పెళ్ళికి ముందే గొడవలు జరిగాయి. రాకపోకలు లేవు. కనీసం మన పెళ్ళికి కూడా బాబాయి రాలేదని చెప్పావు కదా! ఇలా ఏవేవో గొడవలు పడి, బంధుత్వాలు వదులుకుని, కనీసం పలకరింపునకు కూడా ఒకరింటికి... మరొకరు వెళ్ళని కుటుంబాలను చూసి ‘ఈ ఇంటి మీద కాకి ఆ ఇంటి మీద వాలదు’ అంటారు. అదే బంధుత్వాలు బాగా చక్కగా ఉన్నాయనుకో... ఏదైనా విషయం ఇక ఇంటివాళ్ళు మరొక ఇంటికి వెళ్ళినప్పుడు... ఈ మాత్రం దానికి మీరు రావాలా? ‘కాకితో కబురంపితే నేనే వచ్చేవాడినిగా’ అంటారు అవతలి వ్యక్తులు...

...ఆ మధ్య సంక్రాంతి పండుగప్పుడు నువ్వు అదేదో బంగారం షాపువాడు చాలా ఆఫర్లు పెట్టాడని నా ప్రాణం తీసిమరీ నగలు కొనుక్కున్నావు. ఆ తర్వాత కొంతకాలానికే అది సరైన బంగారం కాదని తెలిసి, మోసపోయినందుకు నువ్వు చాలా బాధ పడ్డావు కదా! గుర్తుందా?... అలాంటి బంగారాన్ని... ‘కాకి బంగారం’ అంటారు. పంటల్లో కూడా ‘కాకి దొండ’, ‘కాకి పిసర’, ‘కాకి కలువ’ ఇలాంటివి ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్ కాకిపేరుతో ఏకంగా ఓ ఊరే ఉంది. అదే ‘కాకినాడ’!”

“ఆపండి మహానుభావా! మీ కాకిపురాణం ఆపండి!!....” అంటూ రత్నం గర్జించింది.

పిల్లల గోలపడలేక ఏదో మీతో చెప్పుకుందామని వస్తే కాకి పురాణం చెబుతారా? అయినా... ఎవరిని అని ఏం లాభం? తెలుగు మాస్టారని తెలిసి కూడా మిమ్మల్ని పెళ్ళి చేసుకున్నందుకు నన్ను అనాలి!”

“అవును! నిజమే... నిన్ను ఎవరు ఏమనగలరు. కాబట్టి, నువ్వే అనుకో!” అంటూ మెల్లగా అక్కడనుంచి జారుకున్నా... ప్రమాద హెచ్చరికలు కనబడగానే సముద్రం వదిలేసే జాలరి మాదిరిగా.

✦✦✦


“శ్రీవారూ! శ్రీవారూ...” అంటూ పొలికేక పెట్టుకుంటూ రత్నం నావైపే వస్తోంది.

‘హాస్యానందం’ పత్రికకు ధారావాహిక రాయాలని అప్పుడే ‘కీబోర్డు’ పట్టుకుని చేస్తున్న ఆలోచనలన్నీ తుఫాను గాలికి దూదిపింజల్లా ఎటో ఎగిరిపోయాయి.

“ఈ వార్త చూసారా! మన ఊరి ఆయనే... శ్రీనివాస్ గారు... ఇప్పుడు పెద్ద బిజినెస్ మాగ్నెట్ అయ్యాడట. గొప్ప పరిశోధనలు కూడా చేసాడట. మిషన్‌గన్ లాంటి వాడని రాసారండీ! చాలా హానస్టీ మనిషట. మన దేశానికి ఆయన సింబాలిజమ్ అంటూ ఆయన గురించి ఎంత గొప్పగా రాసారో... అంతేకాదు. ఆయనకు నోబుల్‌ప్రైజు ఇవ్వాలని పేపర్లో రాసారండీ...” ఒక చేతిలో న్యూస్ పేపర్, మరో చేతిలో అట్లకాడ పట్టుకుని వందే భారత్ రైలు వేగంతో రత్నం గబగబా చెప్పేస్తోంది.

“ఎందుకే అంత హడావిడి! కాస్త నెమ్మదించు!” అంటూ కీబోర్డు వదిలి... ‘రత్నా’న్ని నెమ్మదింపజేసే ప్రయత్నం చేసాను.

“అదికాదండీ... అర్జంట్‌గా ఈవార్త అందరికీ చెప్పాలండీ. మన ఊరి వాళ్ళకు ఇంత గొప్పప్రైజు వస్తే మనకీ ఆనందం కదండీ...” రత్నం ముఖం వెలిగిపోతోంది. **(సశేషం)**






## అంశంతో నిర్వహించిన కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్లు


**ఒకో కార్టూన్‌కి 1000 రూపాయలు చొప్పున 20 బహుమతులు**


నేను ఒంటరిగా ఉన్నప్పుడు – భూమ్మీద ఎవ్వరూ లేకుండా నేనొక్కణ్ణే ఉంటే ఎలా ఉంటుందో... అనే ఆలోచన నాకు కలిగింది. తర్వాత అసలు భూమ్మీద మనుషులే లేకపోతే... ఎలా ఉంటుందో అనిపించింది. ఇదే భావం మన కార్టూనిస్టులైతే ఎలా ఆలోచిస్తారో అనే నా భావానికి రూపం ఈ కార్టూన్ పోటీ! ఇదే విషయం మా రాముగారితో చెబితే... నేను ఏం చెప్పిన మురిసి పోయే మా రాముగారు వెంటనే ఒప్పేసుకోవటం వలన ఇది కార్యరూపం దాల్చింది.


ఈ పోటీకి 200దాకా కార్టూన్లు వచ్చాయి. ఎక్కువ శాతం భూమ్మీద ఉండే జంతువుల మానసిక స్థితిని చక్కగా వ్యక్తపరిచారు కార్టూన్ల రూపంలో. వీటిలోంచి వైవిధ్యంగా ఉన్న ఐడియాలకు బహుమతులు ఇవ్వటం జరిగింది. పర్యావరణాన్ని కాపాడుకో వడంలో మనం విఫలం అయితే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయో హాస్యంగా వ్యంగ్యంగా చెప్పే ప్రయత్నమే ఇది.


ఈ పోటీని విజయవంతం చేసిన కార్టూనిస్టులకు ధన్యవాదాలు. బహుమతి పొందిన కార్టూనిస్టులకు శుభాకాంక్షలు.


**–కె.వి.వి.సత్యనారాయణ, విజయవాడ**


















ఈ భూమ్మీద మానవులు లేకపోతే
మనం కూడా వంద పుట్టినరోజులు చేసు
కోవచ్చని తెలిసింది మావా!!



ఈ భూమ్మీద మనుష్యులు లేకపోతే...
పర్యావరణాన్ని కాపాడండి.. ప్లాస్టిక్‌ని నిషేధించండి..
చెట్లని కాపాడండి.. నీటిని పొదుపుగా వాడండి..
అని చెప్పాల్సిన అవసరం వుండేది కాదు..!!!



నేను వేసిన బొమ్మలతో.. ఓ ఫోటో ప్లీజ్!!



మానవ కాలుష్యమే లేని స్వచ్ఛమైన భూగోళమే దేవీ..!!
క్రమముగా చంద్రుని కన్న ప్రకాశవంతమై.. చల్లనిదై..
నాకు శిరోధార్యమైనది..!!



ఈ భూమ్మీద మనుషులెవరూ
లేకుండా పోతే భూములన్నీ
నిరభ్యంతరంగా కబ్జా చేయొచ్చు
ననుకుంటున్నారా?..అప్పుడు
మీరు కూడా ఉండరు..మరి!..



మాకూ స్వతంత్రం వచ్చింది



భూమండలం మీద నేనొక్కణ్ణే
మిగిలాను.. తక్కువ రేటుతో
అన్ని ప్రదేశాలు చూపెడతాను..
టూరిస్ట్ గైడ్
EXTINCT HUMANITY



ఈ మానవులు అంతరించిపోవడంతో.. మనం
మళ్ళీ చిగురించి బాగా ఎదగగలుగుతున్నాం!
SARMA



భూమ్మీద అసలు ప్రజలే లేకపోతే పాపులు ఇంకెక్కడుంటారు? ప్రభూ!.. మాకింక సెలవిప్పించండి!!



ఈ భూమ్మీద మానవులు లేకపోబట్టే...మనం...మనపిల్లలూ.. మనమళ్ళు...మనమరాళ్ళు..మునిమనమళ్ళు...మునిమనమరాళ్ళు... ఇనిమనమళ్ళు...ఇనిమనమరాళ్ళతో..హాయిగా జీవిస్తున్నాం..మావా..!!



మానవులు లేకపోవడంతో.. ఇంతకాలానికి నా బిడ్డకు కడుపునిండా పాలు ఇచ్చుకోగలుగుతున్నా!
Seshi


టెన్షన్ పడకు ..భూమ్మీద మనుషులనే వాళ్ళు లేరుగా ..కాబట్టి నీ బిడ్డ ఎక్కడో ఒకచోట క్షేమంగా వుంటుందిలే!
ప్రణు..


చెట్లని నరికే మానవులు లేరు కాబట్టే హాయిగా స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాం!
మరి.. హాయిగా ప్రకృతి ఒడిలో మనం కూడా ఓ డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టేసుకుందాం!
తోపలి ఆనంద్


విజ్ఞానం-టెక్నాలజీలంటూ తమకుతమే అంతరించారు. మనకిక హ్యాపీ!!
Sridhar


మనం భూగ్రహాన్ని చెత్తతో నింపకుంటే ఇలా గ్రహాంతరవాసం వెళ్ళాల్సొచ్చేది కాదు కదా!!!
ఆనంద్


మానవజాతి అంతరించినా... వాళ్ళు మిగిల్చిన విధ్వంసం మాత్రం మనం అనుభవించాల్సిందే కదా...?!

## కార్టూనిస్టులను ప్రతి ఒక్కరూ గౌరవించి ఆదరించాలి!

**–డా॥ కె.వి.రమణ**

**డా**క్టర్ కె.వి.రమణగారి 74వ జన్మ దినోత్సవ సందర్భంగా...

జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్, హాస్యానందం సౌజన్యంతో నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం ఫిబ్రవరి, 12 సాయంత్రం, హైదరాబాద్ శ్రీత్యాగరాయ గానసభలో జరిగింది.

ఈ సందర్భంగా డా॥ రమణగారు మాట్లాడుతూ–

కార్టూనిస్టులను అందరూ ఆదరించాలని, పత్రికలు ప్రోత్సాహించాలని... కార్టూనిస్టుల పత్రిక హాస్యానందాన్ని ప్రతి ఒక్కరూ కాపాడు కోవాలని అన్నారు.

మొదటి సంవత్సరం 1000 రూపాయలు చొప్పున 10 కార్టూన్లతో మొదలయిన ఈ పోటీలు, ఈ సంవత్సరం కార్టూన్‌కి 3000 రూపాయలు(10) ఇవ్వగా, వచ్చే యేడాది ఒక్కో కార్టూన్‌కి 5000 రూపాయలు చొప్పున 10 కార్టూన్లకి బహుమతి ఇస్తామన్నారు.

ఈ కార్టూన్ పోటీలో విజేతలుగా నిలిచిన అరుణ్, గోపాలకృష్ణ,కామేశ్, లేపాక్షి, మోహన్ కుమార్, పద్మ, నాగిశెట్టి, కశ్యప్, శేషిరెడ్డి, కుష్మితలకు బహుమతులు డా॥ కె.వి. రమణ గారు అందించారు.

సభకు యువకళావాహిని అధ్యక్షుడు శ్రీలంక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా, రామరాజు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామ రాజు శ్రీనివాసరావు, తెలుగు విశ్వవిద్యా లయం పాలకమండలి సభ్యురాలు శ్రీమతి నిర్మలా ప్రభాకర్, హాస్యానందం సంపాదకులు శ్రీ పి.రాము పాల్గొన్నారు. శ్రీ పెద్దూరి వెంకట దాసు ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు.

సభకి ముందు శ్రీమతి నిర్మలాప్రభాకర్ శిష్యబృందం ఆధ్వర్యవంలో 'భరతనాట్యం– అభినయం' అద్భుతంగా జరిగింది.

























# నెల నెలా నవ్వుల వెన్నెల





**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ప్రతి నెలా **ఒక అంశం** మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- పంచాంగ శ్రవణం


నిర్వహణ: **లాల్**


























వృశ్చిక రాశి వారికి రాజపూజ్యం అస్సలు లేదు!
అవమానం నాల్గు! జాగ్రత్తగా ఉండాలి!!
మీదీ వృశ్చికమేనా?!




ఉద్యోగమే లేదు!
నాకు ఆదాయం - 11, వ్యయం - 10
ఎలా అవుతుంది సిద్ధాంతి గారూ!




MANA TV
ఈసారి పంచాంగ శ్రవణం పండితుల
గారితో కాకుండా A.I తో
చెప్పిద్దాం అంటున్నారు సార్!"
Ravishankar Avadhanam



అయ్యో! ఆగండి!! ఈయేడు కందాయ ఫలాలు
మూడు సున్నలున్నయని.. ఇప్పటికిప్పుడే ఇలా
రాజకీయ సన్యాసం తీసుకుంటే మాగతేంటి?



ఏమండోయ్.. పంచాంగంలో
మీ ఆదాయం సున్నా అని వేశారు..!!
కరెక్టే కదోయ్.. నా
జీతం మొత్తం నీకే
ఇస్తున్నాగా అందుకే నేమో!!



మళ్ళీ ఇన్ని చెప్పు!! మా నేత
మరో 20 ఏళ్ళు అధికారం లో ఉంటాడు అని
చెప్పడం ...పంచాంగ శ్రవణం లో కుదరదు!!



పంచాంగ
శ్రవణం
వాడికి టీ.వీ లో పంచాంగ
శ్రవణంలో తన రాశికి
ఏడు రాజపూజ్యం, ఒకటే అవమానం అని
చెప్పారట మళ్ళీ...!



నాకు ఆదాయం 2,
వ్యయం 14... అట
ప్రియా...
నాకు ఆదాయం 14, వ్యయం 2
నీ క్రెడిట్ కార్డులు నా దగ్గర
ఉన్నాయి గా.. మరి!
PARK
Omkar.



తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం 2025
సందర్భంగా కార్టూన్ పోటీలు
డా॥ కె.వి.రమణగారి ఆశీస్సులతో
శ్రీ తలిశెట్టిరామారావు జయంతి మే,20,
తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా
హాస్యానందం నిర్వహిస్తున్న ఈ కార్టూన్ పోటీలో
మన కార్టూనిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని మనవి...
శ్రీ తలిశెట్టిరామారావు పురస్కారం
మొదటి బహుమతి - ₹ 10,000/- + ప్రశంసా పత్రం
రెండవ బహుమతి - ₹ 6,000/- + ప్రశంసా పత్రం
మూడవ బహుమతి - ₹ 4,000/- + ప్రశంసా పత్రం
విశిష్ట బహుమతులు (20) - ₹ 1,000/- + ప్రశంసా పత్రం
కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను-
hasyanandampoteelu@gmail.com
శేఖర్ అవార్డు- 2025
శేఖర్ అవార్డు-2025
ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ శేఖర్ పేరిట నిర్వహిస్తున్న
శేఖర్ అవార్డు 2025
కార్టూన్ పోటీకి 'అవార్డులోయ్ అవార్డులు'
అనే అంశంతో కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం!
10,000 రూపాయల పురస్కారం
ప్రశంసాపత్రం.
బాపురమణ కార్టూన్ పురస్కారం-2025
2024 జనవరి నుండి 2025 జనవరి దాకా
ఏ మీడియాలోనైనా మీరు వేసిన కార్టూన్లోంచి మీకు బాగా నచ్చిన
కార్టూన్ ఒక్కటంటే ఒక్కటి పంపిస్తే వాటిల్లో ఒక దానికి
బాపు రమణ పురస్కారం ఇస్తూ సన్మానించాలని నిర్ణయించాం!
8,000 రూపాయల పురస్కారం
ప్రశంసాపత్రం.
బ్నిమ్మానంద పురస్కారం- 2025
బ్నిమ్మానంద పురస్కారం
సోదర కార్టూనిస్టుల కళావిన్యాసాలకు ఆనందించాలని
'కళారత్న' శ్రీబ్నింగారు స్ట్రిప్ కార్టూన్ పోటీ ని నిర్వహిస్తున్నారు.
కనీసం 6 ఫ్రేములుండాలి గడసరి పిల్లలే పాత్రధారులుగా ఉండాలి!
Size 17 X11 Cms
1000 రూపాయలు చొప్పున 5 బహుమతులు
ప్రశంసాపత్రం
గమనిక:
మీరు పంపే కార్టూన్లు
ఏ పోటీకి అనేది
స్పష్టంగా రాయాలి!
ఫుల్‌పేజీ కామిక్ పోటీలు
AKSHAGNA PUBLICATION
చమత్కారమైన పిల్లల నీతి కథలతో ఫుల్ పేజీ కామిక్!
వచ్చిన ఎంట్రీల నుంచి బాగున్న కామిక్‌తో ఒక పుస్తకం
ప్రచురించబడుతుంది. పుస్తకంలో ప్రచురించిన వాటికి పారితోషికం ఉంటుంది.
Size 17 X 22 Cms
1000 రూపాయలు చొప్పున పది బహుమతులు
ప్రశంసాపత్రం
కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 1, ఏప్రియల్, 2025

# 'కళారత్న' కి బుఱ్ఱా సుబ్రహ్మణ్య శాస్త్రి చిత్రలేఖన పురస్కారం



**బ్నిం!** పరిచయం అక్కరలేని ప్రతిభావంతులు!

రచనా వ్యాసంగంలో, కార్టూన్ రంగంలోనే కాక 300 పైబడి నృత్యరూపకాలు, టీవీ సీరియల్ రచించారు. ఆ టి.వీ. రచనలకి నాలుగు సార్లు నంది అవార్డుని ఇచ్చి గౌరవించింది ఉమ్మడి ఆంధ్రప్రభుత్వం. అలాగే కళారత్న అవార్డు స్వీకరించారు బ్నిం. ఇంకా రచనా రంగంలో 16 పుస్తకాలు ప్రచురించారు బ్నింగారు. ప్రభుత్వ అవార్డులలో బాటు ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాలు అందుకున్నారు.

ప్రముఖ నటుడు గాయకుడు రచయిత చిత్రకారుడు కూడా ప్రసిద్ధులైన మహానటులు బుఱ్ఱా సుబ్రహ్మణ్య శాస్త్రి గారి పుట్టినరోజున ప్రతి సంవత్సరం ఒక్కో రంగంలో నిష్ణాతులైన ప్రముఖులకు పురస్కారం చేసి సత్కరించడం సాంప్రదాయంగా పాటిస్తున్నారు.



ఈ యేడాది **'కళారత్న' బ్నిం గారికి బుఱ్ఱా సుబ్రహ్మణ్య శాస్త్రి చిత్రలేఖన పురస్కారం** ఇచ్చి గౌరవించారు.

9 .2 .2025 రవీంద్ర భారతి సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సభలో కిన్నెరా రఘురాంగారు, ప్రముఖ కార్టూనిస్ట్ శంకుగారు, ప్రఖ్యాత నాట్య కళాకారులు పసుమర్తి శేషుబాబుగారు, తెలుగు యూనివర్సిటీ ప్రొఫెసర్ కోట్ల హనుమంతరావుగారు పాల్గొన్నారు. 5000 నగదుతో పాటు మేమెంటో, దుశ్శాలువతో సత్కరించారు

## 'మీది తెనాలి-మాది తెనాలి' కొసమెరుపు కామెడీ కథల సంపుటి ఆవిష్కరణ



తిరుపతి జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో 16/02/2025 న ఆర్వీ కృష్ణస్వామి రాజు రచించిన **'మీది తెనాలి-మాది తెనాలి'** హాస్యకథల సంపుటి ఆవిష్కరింపబడింది.

ఈ కార్యక్రమలో శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జంపాల వెంకట రమణ, హాస్యానందం పత్రిక ఎడిటర్ పి.రాము, భాషావేత్త ఆచార్య మూలె విజయలక్ష్మి, కడప సి.పి.బ్రౌన్ పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి పాల్గొన్నారు.

జూనియర్ ఛాంబర్ అధ్యక్షులు ఆర్.శేషసాయి, కార్యదర్శి వి.దిలీప్ కుమార్, కోశాధికారి ఎం. దిలీప్ కుమార్‌రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించారు.



# పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక ఉగాది కొసమెరుపు మినీ హాస్య కథల పోటీలో బహుమతి పొందిన కథలు

గౌరవ న్యాయనిర్ణేత: **శ్రీ జనార్ధన మహర్షి**
ప్రముఖ సినీ రచయిత,దర్శకులు

**న**వ్వులు అమృత గుళికలు.
బాధల నుండి ఉపశమనం కోసమో పలాయనం కోసమో,
పుచ్చుకొనే మద్యమో, మత్తు పదార్థమో కావు.
నవ్వుతూ సమస్యలను ఎదుర్కుంటూ ముందుకు సాగటమే
మనిషి జీవితానికి అర్థం, పరమార్థం...
ఈ సూత్రాన్ని తమ జీవితంలో ఆచరించి, మాకు వారసత్వంగా
అందించిన మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం
**పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక కథల పోటీ**
నిర్వహిస్తున్నాము.
మన ఎడిటర్ రామూగారి కొండంత సహకారానికి
పోటీలో పాల్గొన్న రచయితల ఉత్సాహానికి నెలవంకకు
నూలుపోగులా నమస్సులు తెలియజేసుకుంటున్నాను.



పాఠకుల ఆదరణ కోరుకుంటూ....
శ్రీకాంతశర్మ పాలపర్తి

శ్రీ విశ్వావసు నామసంవత్సర యుగాది సందర్భంగా నిర్వహించిన **పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక ఉగాది మినీ హాస్య కథల పోటీకి** అనూహ్యమైన స్పందన లభించింది. ఈ పోటీకి సుమారు 200 కథలు వచ్చాయి. ఇంచుమించు అన్ని కథలు బావున్నాయి. అయితే ఈ కథల పోటీ అనుకున్నప్పుడే 'చిన్న కథలకు' బహుమతి ఇవ్వాలని, అనుకున్నాం. ఎందుకంటే చిన్న కథలు రాయటం చాలా కష్టం. రచయిత(త్రు)లకు ఇది ఒక ఛాలెంజ్! 'కథలు ఎంత చిన్నవైతే అంత ప్రాముఖ్యం. కొత్తగా నవ్వులు కురిపిస్తే చాలు బహుమతి మీకే!' ఇదొక్కటే నిబంధనగా ఇవ్వటం జరిగింది! ఈ నిబంధనకు లోబడే బహుమతులు ప్రకటించాం.
అయితే **మేము ప్రకటించింది 10 కథలకు బహుమతులే!**
**ఎక్కువ కథలు రావటంతో ప్రత్యేక బహుమతిగా మరో 10 కథలకు బహుమతులు ప్రకటించటం జరిగింది.**
ఈ పోటీలో పాల్గొన్న రచయితలకు, రచయిత్రులకు అభినందనలు. బహుమతి పొందిన వారికి శుభాకాంక్షలు.
ఈ పోటీని వారి తల్లిదండ్రులపేరిట నిర్వహించిన శ్రీ **శ్రీకాంతశర్మగారికి ధన్యవాదాలు.**
**బహుమతి పొందిన కథలు 28వ పేజీ నుండి 49 పేజీల వరకు ఇవ్వటం జరిగింది.**
ఈ కథలన్ని చదివి ఆస్వాదిస్తారని ఆశిస్తూ...
**-ఎడిటర్**







వసుంధర
9885620065


# అయ్యో ఏఐ

**ప్రొడ్యూసర్ పంతులు హిట్ సినిమాలకి పెట్టింది పేరు. గత ఆరేళ్లలో నాలుగు హిట్లు తీశాక- ఇప్పుడాయన కొత్త సినిమా ప్లాన్ చేస్తున్నాడు. కథ ఇంకా సిద్ధం కాలేదు.**

“రైటర్సంతా వట్టిపోయారయ్యా! ఇక మనం ఏఐ ఎక్స్‌పర్టుని పట్టుకోవాలి. 1950లవి 4 సినిమాలు ఏరాను. వాటి కథల్ని ఫీడ్ చేసి, కొత్త కథతో పక్కా స్క్రీన్‌ప్లే తయారు చేసేక, దాన్ని నువ్వు హేండిల్ చెయ్యాలి” అన్నాడు దర్శకుడు అనుకర్‌తో.

ఏఐ ఎక్స్‌పర్టు సుగమ్‌కి కబురెళ్లింది. అతడు పంతుల్ని కలిసి, “ఏఐ టెక్నాలజీలో చైనావాళ్ల డీప్‌సీక్‌ని కూడా మించిపోయే టెక్నాలజీ నా దగ్గరుంది. మీరిచ్చిన బేస్ ఫిల్ముతో సరికొత్త గొప్పకథని స్క్రీన్‌ప్లేతో సహా మీకందిస్తాను. ప్రోసెసింగ్ పూర్తి కావడానికి ఒక్క రోజు చాలు!” అన్నాడు. అన్నమాట నిలబెట్టుకున్నాడు.

ఆ కథ, స్క్రీన్‌ప్లే చూసి పంతులు వావ్ అన్నాడు. అనుకర్ ఐతే ఆనందం పట్టలేక అక్కడికక్కడ హీరోలా స్టెప్పులేశాడు.

“ఓసారి మన రైటర్ని పిలవ్వయ్యా! నేటి తరానికి సినిమా స్క్రిప్టు ఎలా ఉండాలో తెలుసుకుంటాడు” అన్నాడు పంతులు. రైటర్ బ్రహ్మానికి పిలుపెళ్లింది.

పంతులు సైగ చేయగా అనుకర్ అతడికి కొత్త స్క్రిప్టు అందించి, “ఇది మన కొత్త సినిమాది!” అన్నాడు.

బ్రహ్మం చకచకా ఆ స్క్రిప్టు చదివి- “అక్షరం పొల్లుపోకుండా ఇదే ఓ స్క్రిప్టు నా దగ్గరుంది. ఇది మీకెక్కడిది?” అన్నాడు.

“ప్రతి స్క్రిప్టూ మీదేననడం మీ రైటర్సుకి మామూలే... నీ మాటలు నేన్నమ్మను!...” అన్నాడు పంతులు.

“ఐతే1963లో వచ్చిన ‘ఇదీ భరతదేశం!’ సినిమా తెప్పించి చూడండి. తర్వాత మాట్లాడు కుందాం!” అన్నాడు బ్రహ్మం.

పంతులు, అనుకర్- ఆ సినిమా తెప్పించి చూస్తే... బ్రహ్మం చెప్పింది అక్షరాలా నిజం. ఆ సినిమా స్క్రిప్టు అచ్చం ఇదే!

పంతులు బ్రహ్మంకి ఏఐ సాయంతో ఆ స్క్రిప్టెలా తయారు చేయించిందీ చెప్పాడు.

“ఆ 1963 స్క్రిప్టు మా నాన్న రాశాడు. అది పెద్ద హిట్ కావడంతో దాన్ని మోడల్‌గా వాడమని పెద్దయ్యేక నాకిచ్చాడు... మీరా సినిమాయే రీమేక్ చేస్తానంటే, మళ్లీ ఆ స్క్రిప్టే ఎందుకు? కొత్తది రాద్దాం. లేపోతే కాపీరైట్ ప్రోబ్లమ్ము!” అన్నాడు.

పంతులు ఇంకా అయోమయంలోనే ఉన్నాడు... “రెండు స్క్రిప్టులూ అచ్చం ఒక్కలా ఎలాగున్నాయి?” అన్నాడు మళ్లీ.

“చెప్పడానికి శానా ఉంది కానీ- ముందు మీరు నాకిది చెప్పండి. మనతో పోలిస్తే ఏటా తయారయ్యే చలనచిత్రాల సంఖ్య విదేశాల్లో ఎందుకంత తక్కువుంటోంది?” అన్నాడు బ్రహ్మం.

“నువ్వే చెప్పు!” అన్నాడు అనుకర్.

“ఎందుకంటే- విదేశాల్లో ఏఐ యాప్ ఇప్పుడొచ్చింది... కానీ దశాబ్దాల క్రితమే మనకి మన రైటర్సు, దర్శ కులు- ఏఐ యాప్పుని మించి పని చేస్తున్నారు. ఇప్పుడు సుగమ్ ఏఐ యాప్ చేత చేయించిన పనిని అంత సమర్థవంతంగానూ మా నాన్న 1963 లోనే సాధించాడు.... అయ్యో ఏఐ!” అన్నాడు.



# అప్పు తప్పు కాదు






వర ముళ్ళపూడి
9391127799

**“ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయవు... మీ ఆఫీస్‌కు వెళ్తే నువ్వు లేవని చెబుతున్నారు. అందుకే మీ ఇంటి అడ్రస్సు కనుక్కొని వచ్చాను. ఇంతకీ నా అప్పు ఎప్పుడు తీరుస్తావ్?” అని ఆవేశంగా లింగబాబుని అడిగాడు దేవదాసు.**

“ఇప్పుడు నా దగ్గర లేదు... వచ్చే నెలలో ఇస్తాను!” అని కేర్లెస్‌గా అన్నాడు లింగబాబు.

“అలా అంటే కుదరదు... ఎప్పుడు ఇస్తావో కరెక్ట్ డేటూ టైమూ చెప్పు!” అని అన్నాడు దేవదాసు.


“నువ్వు నాకు అప్పు ఇచ్చినట్టు సాక్ష్యం ఉందా... వుంటే తీసుకురా అప్పుడు ఇస్తాను!” అని యుటర్న్ తీసుకున్నాడు దేవదాసు.

ఆ మాటతో లింగబాబుకు కోపం పెల్లుబికింది.

దాంతో దేవదాసును శక్తి వంచన లేకుండా బాగా కొట్టి వెళ్ళిపోయాడు

ఇంతలో బయటికి వెళ్ళిన దేవాదాసు పేరంట్స్ ఇంటికి వచ్చారు.

చావుదెబ్బలు తిన్న దేవదాసును కారణం అడిగి తెల్సుకున్నారు.




“ఎందుకు రా నాన్న... మానవత్వం లేని వాళ్ళ దగ్గర అప్పులు చేస్తావ్? చూడు!... కూసింతైనా దయ, జాలి, కనికరం లేకుండా నిన్ను పిచ్చి కుక్కను కొట్టినట్టు చితగ్గొటి వెళ్ళిపోయాడు. ఇకనుంచైనా అప్పులు చేయడం మానేయ్!” అని సలహా ఇచ్చి... అక్కడి నుండి వంటగదిలోకి వెళ్ళిపోయింది దేవ దాసు అమ్మ.

ఇకనాన్న కూడా సలహాలు సంధిస్తాడని గ్రహించిన దేవదాసు... “సారీ నాన్న! ఇక నేను అప్పులు చేయను! నువ్వు కూడా అడ్వైజులు ఇవ్వకు ప్లీజ్!” అని వేడుకున్నాడు దేవదాసు.

“నేను చేదు సలహాలు ఇవ్వను గానీ... ఇంతకీ నువ్వు వాడి దగ్గర ఎంత అప్పు తీసుకున్నావ్?...” అడిగాడు దేవదాసు నాన్న.

“ఆఫ్ట్రాల్ రెండువేలు డాడీ!... టు థౌజండ్స్!!” లోవాయిస్‌లో అన్నాడు దేవదాసు.

“ఛీ వెధవ!... ఎగ్గొట్టాలనుకున్నప్పుడు యాభై వేలో లేదా కనీసం పాతిక వేలో అప్పు చేసుంటే... ఇలా వాడి చేత ఇలా తన్నులు తిన్నా ఉపయోగం వుండేది కదరా!” అని దేవదాసు తలమీద ఆప్యాయంగా నిమిరాడు ఆయన.

దేవదాసుకు తన డాడీ ఉపదేశం శ్రవణానంద కరంగా అనిపించి గౌరవంగా చేతులెత్తి ఆయనకు నమస్కరించాడు.






దేశరాజు
99486 80009

# చరణదాసి

**కోటానుకోట్లు వెనకేసిన పెద్దాయనకు చివరి క్షణాలు దగ్గరపడ్డాయి.**

**అప్పుడే ఆయనలో దుర్లక్షణాలు కూడా ప్రవేశించాయి.**

**వెంటనే వైఫ్‌కి సైన్‌గా సైగ చేశాడు. ఆమె దగ్గరకు వచ్చింది.**

"నేను ఎంతో కష్టపడి ఇదంతా సంపాదించా... కాబట్టి ఇదంతా నాకే కావాలి. నాతో తీసుకుపోతా! ఆ ఏర్పాట్లు చూస్తానని మాటివ్వు!" అని ఆదేశించాడు.

ఆమె అతడి చేతిలో చేయి వేస్తూ... "ఎలాగండీ?" అనబోయింది.

ఇంతలో ఆయన వెళ్లిపోయాడు.

పెద్దాయన కోరిక గురించి బంధువులందరిలో పాకిపోయింది. ఎలాగైనా ఆ సొమ్ము కొట్టేయాలని వారిలో కొందరు ఎత్తులు వేయడం ప్రారంభించారు.

పెద్దాయన భౌతికకాయాన్ని బాక్సులో పెట్టాక, అందరినీ గదిలోంచి బయటకు వెళ్లమని ఆ బాక్సులో ఆమె ఏదో పెట్టింది.

తరువాత ఆ బాక్కుకి తాళం వేసి, తీసుకుపొమ్మని చెప్పింది.

ఆ పెట్టెను స్మశానంలో పాతిపెట్టి, చేయాల్సిన కార్యక్రమాలు చేసి అందరూ ఇంటికి వచ్చేశారు.

చీకటి పడింది. అర్ధరాత్రి అయ్యాక అందరూ నిద్రపోతుండగా కొందరు బంధువులు నెమ్మదిగా లేచి, స్మశానం వైపు ప్రయాణం సాగించారు. మట్టి ఇంకా పచ్చిగానే వుండటంతో, సులువుగానే సమాధిని తవ్వి మృతదేహం వున్న బాక్సును బయటకు తీశారు.

ఆతృతగా తాళం బద్దలు కొట్టి, తెరిచి చూస్తే ఎక్కడా ఒక్క రూపాయి కూడా కనిపించలేదు. అసహనంగా వెతుకుతుంటే ఓ పుస్తకం కనిపించింది.

వణుకుతున్న చేతులతో దాన్ని తెరిచి చూశారు.



అదొక చెక్ బుక్.

దానితోపాటు ఉత్తరం కూడా వుంది.

అందులో ఇలా రాసి వుంది.

"మీరు సంపాదించినదేమైనా లక్షో, రెండు లక్షలో‌నా? కోట్లాది రూపాయలాయె... అంత డబ్బు ఈ పెట్టెలో పట్టదనే ఇంగితం మీకు లేకపోయింది. కాస్తోకూస్తో పట్టినా, మట్టీ మశానం పడి నోట్లన్నీ పాడైపోతాయనే తెలివి కూడా మీకు ఏడ్చింది కాదు. నేను చెప్పేలోపే.. పుటుక్కుమన్నారు. మీకు అన్నిటికీ హడావిడే. అయినా... నేనెప్పుడు మీ మాట కాదన్నాను కనుక! అందుకే బాగా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకున్నా. ఈ చెక్ బుక్‌లోని చెక్కులన్నిటిపైనా మీ పేరు రాసి, సంతకాలు చేశా! మీకు ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎంతకావాలంటే అంత డ్రా చేసుకుని దర్జాగా ఖర్చు చేసుకోండి... మీకెప్పుడూ, ఏ లోటూ రాకూడదన్నదే నా కోరిక.

ఇట్లు మీ చరణదాసి" అని వుంది.

దాంతో ఆ బంధువులు అవాక్కయ్యారు.

# ఆనందో బ్రహ్మ






కోనే నాగ వెంకట ఆంజనేయులు
9290660220

**"ఏరా బ్రహ్మం! ఎలా ఉన్నావ్?... ఏం చేస్తున్నావ్? పిల్లలెంతమంది?"**

**"పిల్లలా? నిన్ను పిలవకుండా పెళ్లెలా చేసుకుంటాననుకున్నావ్ రా!"**

**"అవునా?... నా వయసే నీది. ఇంకా పెళ్లి చేసుకోలేదా?... మా పెద్దాడు అప్పుడే టెన్త్‌కి వచ్చేశాడులే... అందుకే అడిగేను. ఇంతకీ పెళ్ళెప్పుడురా!"**

"ఏం పెళ్లి లేరా! ఎన్ని సంబంధాలు చూస్తున్నా ఒక్కటీ కుదరడం లేదు. అన్నీ తప్పిపోవడమే!"

"కుదరకపోవడానికి అదేమైనా పిచ్చా? తప్పిపోవడానికి అదేమైనా పరీక్షా?"

"చూస్తుంటే అలాగే ఉందిరా! అక్కడికీ మంచి జాతకరత్నకి నా జాతకం కూడా చూపించాడు మా నాన్న!"

"ఏం రాసి ఉందిరా నీ జాతకంలో?"

"నా జీవితంలో అన్నీ సుఖాలేనట! ఏ విధమైన కష్టనష్టాలు నా దగ్గరకి చేరవట!"

"అవునా!?"

"అవునురా! ఆయన చెప్పినట్టే యిప్పటి వరకూ నా జీవితంలో అంతా మంచే జరిగింది!"

"ఓహ్! ఎలా తెలిసింది నీకు?"

"చిన్నప్పటి నుంచీ అన్ని తరగతుల్లో ఫస్ట్ ర్యాంక్‌లో పాస్ అయ్యాను కదా!"

"అవును! నాకు తెలుసుగా..."

"సంవత్సరానికి మూడు కోట్ల ప్యాకేజీతో సలక్షణమైన ఉద్యోగం కూడా వచ్చింది!"

"ఓహో...గ్రేట్!"

"నా జాతకంలో రాసి ఉన్నట్టే... విదేశీ యానాలు చేశాను. ఈ ఏడాది యిప్పటికీ అమెరికా, రష్యా, చైనా, జపాన్, సింగపూర్ లలో కులాసాగా ఎంజాయ్ చేసి వచ్చా!"

"నువ్వు తోపురా!"

"ఇంకా మొన్న ఓ లాటరీలో బంపర్ బహుమతిగా పెద్ద విల్లా గెలుచుకున్నా!... యిప్పుడు అందులోనే నా నివాసం!"

"సూపర్ రా బ్రహ్మం! మరి ఇంత హాయిగా జీవితం గడుపుతున్న నీకు ఒక్క పెళ్లి సంబంధం కూడా కుదరక పోవడం ఏమిట్రా?!"

"అదే అర్థం కావడం లేదురా!"

"ఒరేయ్ బ్రహ్మం! యివన్నీ చూస్తుంటే నీకు పెళ్లి కాకపోవడానికి కారణమేమిటో నాకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోందిరా!"

"ఏం అర్థమయిందిరా నీకు?"

"నీ జీవితంలో యిన్ని సుఖ సంతోషాలు




రాసిపెట్టి ఉంటే... నీకు పెళ్లి ఎలా అవుతుందిరా? నీ జీవితంలోకి పెళ్ళాం ఎలా వస్తుందిరా? నీకు సరైన పేరే పెట్టేరు మీ వాళ్ళు... బ్రహ్మచారి అని!"

"హా..."






శ్రీమతి పి.వి. శేషారత్నం
91 9492925291

# సౌందర్య రహస్యం

**ఓ సారి కాలనీలోని వీర్రాజుగారి సతీమణి ఎంత వయసొచ్చినా ముఖాన్ని బేబీ స్కిన్లో ఉంచే చిట్కా సోషల్ మీడియాలో చూసిందిట. ఇరవైనాలుగ్గంటలు తిరక్కుండా ఆ చిట్కా కాలనీ అంతా హల్‌చల్ అయింది.**

అంతే! భర్తలను ఆ మూలికలకోసం డ్రైఫ్రూట్స్ కోసం షాపులకు పరిగెత్తించింది వనితాలోకం. నేను, పక్కింటి వెంకటేశ్వర్లు అయితే అవి ఎంతకీ దొరక్క మండుటెండలో ఊరంతా తిరిగి తిరిగి వడదెబ్బ కొట్టి పడిపోయాం కూడాను.

మా మగమహారాజులందరమూ ఖర్చు తడిపి మోపెడవుతోందని లోలోపల పళ్లు నూరుకుంటూనే సతాయింపులకు భయపడి వాటిని సాధించి భార్యామణులకు అందించి మేము కూడా మంచి భర్తలనిపించుకున్నాం.

ఇంక ఆ తర్వాత చూడాలి...

ఆడాళ్లంతా విజృంభించేసి మూడు నెలలపాటు అన్నిరకాలను అంటే దబ్బాడు కుంకుమ పువ్వు కలిపి నానబెట్టిన బాదం, పిస్తా, జీడిపప్పు, పల్లీలు, సబ్జాగింజలు, ఫాక్స్ గింజలు, నల్ల నువ్వులు, ఇంకా పేరు తెలియని మూలికలు... పిండి ముద్ద చేసేసి రోజుకి అరకేజీ వెన్నలో కలిపి తెగ తినేసారు.

కడుపులు ఉబ్బిపోతే వాళ్లే మానేస్తారులే అని పెట్టుకున్న మా భర్తల సమూహం ఆశలు అడియాసలే అయ్యాయి.

అయినా మా పిచ్చిగానీ జిహ్వాకి ఇలాంటి కమ్మటి రుచులు అలవాటు చేస్తే అంత త్వరగా మానుతుందా?

ఆడాళ్లంతా పగిలిపోవడానికి సిద్ధంగా ఉన్న బెలూన్లలా అయిపోయారు.

ఒకసారి పెరిగిన శరీరాన్ని తగ్గించాలంటే మాటలా?... మళ్లీ నెలల తరబడి కఠినమైన ఎక్సరసైజ్లు చెయ్యాలి. కానీ మా మహిళా మణికి వనితాలోక సమావేశాలతో తీరికేదీ?



అందుకే ముందు జాగ్రత్తగా నేను ఘోష పెడుతూనే ఉన్నాను.

"వరాలూ! ఖర్చుమాట దేవుడెరుగు... నీ బాడీ బెలూన్లాగా పెరిగిపోతోందే చూసుకో!" అని.

ససేమిరా అంది వర మహాలక్ష్మి...

"కాలనీలో అంతా ఆ పేస్టు వాడేసి... యవ్వనం తెచ్చేసుకుంటుంటే నా ఒక్క మొహమూ ముసలిగా ఉంటే మన కుటుంబానికే అవమానం కాదా?!" అంది.

అంతా జయప్రదంగా వాడేసిన మూడు నెలల తరవాత చావు కబురు చల్లగా చెప్పినట్టు ఈ వైరస్ అంటించిన స్త్రీ మూర్తి అసలు విషయం బయటపెట్టింది.

"పొరబాటుగా విన్నాను ఒదినా... నిన్ననే పక్కకాలనీలోని నా ఫ్రెండ్ చెప్పింది... ఇవన్నీ కలిపిన పేస్టును తినడం కాదుట మనం చెయ్యాల్సింది? మొహానికి మూడు పూటలా ఆ ముద్దని పసుపులో కలిపి... రాసుకోవాలిట!!!"

# ఛీ పొండి... మీరు మరీను!







సి.యమున
9550445911


**"రమ్ము! ఒకసారి ఇటు తిరుగుదూ...." ప్రేమగా బ్రతిమిలాడేడు సరసాలరావు.**

**"ఊహు!" మీద వేసిన చెయ్యిని తోసేసింది 'రమ్ము' అనబడే భార్య రమ.**

**"ప్లీజ్ రమ్మూ!" మార్దవం గంతులేసింది గొంతులో.**

"అబ్బబ్బా! ఏమిటండీ ఈ అర్ధరాత్రి అంకమ్మ శవాలు...సారీ...శివాలు!"

"అర్ధరాత్రికి ఇంకా అరగంట టైమ్ ఉంది లేవోయ్!"

"టీచర్‌గా రిటైర్ అయినా మీ లెక్కల తిక్క పోలేదు!"

నా లెక్కల తిక్క తరువాత గానీ... ముందు నాకొకటి కావాలి...ప్లీ...జ్జ్!" అన్నాడు... ఐస్ క్రీంలో గులాబ్ జామ్ పాకం కలిసిన తీపితనాన్ని గొంతులో ఒలికిస్తూ.


"మొన్న మీకు అయ్యింది థర్టి పూర్తి కాదు మహాశయా...షష్టిపూర్తి!" పెదాలు బిగించి మెత్తగా సిగ్గుపడింది రమ.

"అయితే ఏంటిట?" గునిశాడు స. రా.

"తాత కూడా అయ్యి ఆరేళ్ళు దాటింది. ఎవరన్నా వింటే నవ్వి పోతారు!"

"నవ్వి పోయినా లవ్వి పోయినా తగ్గేదేలే!" లేని మీసాన్ని మెలేస్తూ చెప్పాడు స. రా.

"ఛీ, పోండి! మీరు మరీనూ..." యిక 'ఆయన వదిలేదేలే' అని గ్రహించి భర్త వైపు తిరిగింది రమ కళ్ళు మూసుకుని మూతి సున్నాలా చుట్టి.



"థాంక్ యూ... రమ్మూ!" రమని పక్కకి తోసేసి మంచం మీద నుండి ఒక్క దూకు దూకాడు స. రా.

"థాంక్స్? దేనికీ?!" అయోమయంగా అడిగింది షాక్ తిన్న రమ్ము.

"దేనికంటే...ఈ మధ్య కథలు రాయటం మొదలు పెట్టేను కదా!...మరేమో..."

"అయితే నన్నెందుకు ఇలా పీక్కుతినటం" అడ్డుపడింది అసహనంగా రమ.

"నా సరస కథకు టైటిల్ తట్టక జుట్టు పీక్కుంటున్నాను..."

"మధ్యలో నన్ను ఎందుకు ఇలా పీక్కుతినటం?" అడ్డుపడింది రమ అసహనంగా.

" అడిగీ అడగక ముందే... 'ఛీ పోండి...మీరు మరీనూ' అని మంచి టైటిల్ చెప్పావు. పన్నెండు అయ్యే లోపు తేదీ మారక ముందే... మెయిల్ చెయ్యాలి!" అంటూ లాప్టాప్‌లో తల దూర్చాడు స. రా.

"ఛట్! సిగ్గు లేదూ!" మూతి విరిచింది రమ.

"వ్వా... వ్వా... నెక్ట్స్ కథకి అదే టైటిల్!" డిక్లేర్ చేశాడు సరసాలరావు.

విశిష్ట బహుమతి 1000 రూపాయలు పొందిన కథ



తాత మోహనకృష్ణ
9160045698

# కిటుకు

**"విడాకుల కోసం భార్యాభర్తలు ఇద్దరూ వచ్చారా? భేష్!" అన్నాడు లాయర్ అతుకుల.**

**'ఇది నా వందో కేసు. వీళ్ళని ఎలాగైనా కలపాలి. ఆ కాలంలో జంటలని కలపడం చాలా సులువుగా ఉండేది... పది సంవత్సరాలనుంచి ఒక్క జంటని కలపాలన్నా కావట్లేదు! కాలం చాలా మారిపోయింది. వీరిని ఎలాగైనా కలిపి... సెంచరీ కొట్టాలి! సన్మానం చేయించుకోవాలి!' అనుకున్నాడు అతుకుల**

"మీరు ఇద్దరూ నేను చెప్పినట్టు చేస్తే, మీకు అంతా మంచే జరుగుతుంది."

"మీరు ఏం చెబితే అది చేస్తాం...రోజూ దీని ముఖం చూస్తే నల్ల పిల్లిని చూసినట్టే!" అంటూ పెళ్ళాం వైపుగా చూస్తూ అన్నాడు భర్త.

"ఈయన ముఖం చూస్తే, ఆ రోజు పనిమనిషి రాదు...ఇంటిపనంతా నా నెత్తిపైనే, సీరియల్స్ అన్నీ కుడా మిస్ అవుతాను సార్..." అంటూ మొగుడు వైపు చూస్తూ అంది భార్య.

"సార్..! మొన్న ఇది ఎదురొస్తే, రావాల్సిన ప్రమోషన్ కాస్తా పోయింది...యాక్సిడెంట్‌లో నా కాలు విరిగింది!"

✦✦✦




కొన్ని రోజుల తర్వాత సన్మాన సభలో...

"మీరు వందో కేసు గెలిచి మీ పేరుని సార్ధకం చేసుకున్నారు. కనీసం ఈ సన్మాన సభలోనైనా ఆ కిటుకు చెప్పాల్సిందే..."అంటూ అందరూ పట్టుబట్టారు

"ఏముందండీ! అప్పట్లో అయితే ఆర్నెల్లు కలిసి వుండండి అని చెబితే చాలు... జంటలు కలిసిపోయేవారు!...ఇప్పుడైతే కొత్తగా ఆలోచించాను...అంతే!"

"ఏమిటో ఆ కిటుకు...!?"

"వారానికొకసారి మీ భార్యను షాపింగ్ తీసుకెళ్ళి, ఆ క్రెడిట్ కార్డులు అన్నీ ఆమెకు ఇచ్చి మీరు మాట్లాడకుండా ఉండండి. అలాగే, మీ ఆయన ఎక్కడకు వెళ్ళి ఇంటికి ఆలస్యంగా వచ్చినా, ఏ పరిస్థితిలో వచ్చినా సరే... మీరు అడగకూడదని ఆమెకు చెప్పాను. ఆ సూత్రంతో విడాకుల కోసం వచ్చిన ఆ వందో జంట కలిసిపోయి...ఇప్పుడు జన్మ జన్మలకూ ఆయనే భర్తగా రావాలని ఆమె నన్ను అడుగుతోంది... ఇప్పుడు నేను ఆమెకోసం హోమాలు, వ్రతాలు చేయాల్సివస్తోంది!" నవ్వుతూ చెప్పాడు అతుకుల.

# అలవాటు-గ్రహపాటు






ఎస్.ఘటికాచల రావు
9500431474

**"యూట్యూబ్ ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టాగ్రామ్... ఇవన్నీ చూసి చూసి నీ మైండ్ దొబ్బింది. దాంట్లో ఉన్నవన్నీ నా మీద ప్రయోగం చేసి నీ కసి తీర్చుకుంటున్నావు. అవన్నీ నిజం కావు! వందమంది వంద రకాలుగా చెప్తారు. వాటిని నమ్మి నాపై ప్రయోగాలు చేయొద్దు. నన్ను నా మానాన బతకనివ్వు. భర్తనే కనీస మర్యాద కొంచెం కూడా లేకుండా చేస్తున్నావు!" అంటూ బతిమాలాడు భర్త.**

"ఒక్కరైతే అబద్ధాలు చెప్తారనుకోవచ్చు. కానీ కొన్ని వందల మంది అదే రెసిపి రాస్తున్నారు. అలాంటప్పుడు తప్పెలా అవుతుంది? మీరో వెర్రిమాలోకం. మీకేం తెలీదు మీరు ఊరుకోండి! నేను చేసేది నన్ను చేయనివ్వండి. నేనింతే!" అంటూ ఖరాఖండిగా చెప్పింది భార్య.

'దేవుడా! యూట్యూబ్ పిచ్చి దీనికెప్పుడు మానుతుందో?' అనుకున్నాడు మనసులో.

మరీ ఈ మధ్యన వ్రతాలు పూజలు పేరట యూట్యూబ్లో కనిపించినవన్నీ చేస్తూ తెగ ఇబ్బంది పెట్టేస్తోంది. దీన్నెలా ఆపాలో అర్థంకాక జుట్టు పీక్కున్నాడు భర్త.

ఆ రోజు ఎప్పటిలాగే ఉదయం ఆరు గంటలకల్లా లేచి తన మానాన స్నానం చేసి సంధ్య వార్చుకుని వాలుకుర్చీలో కూర్చుని ఉన్నాడు భర్త.

సరిగ్గా పావుగంటకల్లా భార్య వేగంగా వచ్చి అతని కాళ్ళకు నమస్కరించి కాళ్ళమీద రెండు పువ్వులు పెట్టి అక్షింతలు వేసి కళ్ళకు అద్దుకొని లోపలికి వెళ్ళిపోయింది.


కొద్ది క్షణాలపాటు జరిగిందేమిటో సింహావలోకనం చేసుకున్న భర్త ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

హఠాత్తుగా దొరికిన ఈ మర్యాదని ఆస్వాదించాలా వద్దా అన్న ఆలోచన ఒకవైపు ఉన్నా ఎంతో కొంత మర్యాద దొరికింది కదా... అని లోలోపలే సంతోషించాడు. అయినా మనసులోని అనుమానం నశించక భార్యని నేరుగా అడిగేసాడు.

"ఇదేమిటీ ఈ కొత్త అలవాటు?" అన్నాడు.

"మరేం లేదండి! భర్త ఎంత వెర్రిబాగులవాడైనా, పనికిమాలినవాడైనా, సోంబేరి ఐనా సరే, భర్త కాళ్లకు నమస్కరించకుండా ఏ పూజ, వ్రతమూ చేసినా దానికి సంపూర్ణ ఫలితం దక్కదంట. నిన్న యూట్యూబ్లో చూశాను!" అనేసి లోపలికి వెళ్ళిపోయింది భార్య.

కొద్ది క్షణాలపాటు అయోమయంలో నిలబడ్డ భర్త తనను తిట్టిందా... పొగిడిందా... మర్యాద ఇచ్చిందా... అర్థం చేసుకోలేక తల పట్టుకున్నాడు.








పి.వి. రామశర్మ
9490244344

# జై మాతాజీ!

**"మన ఊర్లో ఉన్న విలయా గెస్ట్‌హౌస్‌లోకి ఓ కొత్త మాతాజీ విచ్చేశారుట. జనం విరగబడి వెళ్తున్నారు. మనమూ వెళ్దాం వస్తావా!?" అనడిగాడు వీలు తనకొలీగ్ బాష్పం అని పిలవబడే బాష్పానందాన్ని. వీలు అసలుపేరు వీరాంజనేయులు. పిలవడానికి వీలుగా ఉంటుందని, ఆ ఆఫీసులో కొలీగ్స్ వీరాంజనేయులులో మొదటి, చివరి అక్షరాలు కలిపి 'వీలు' గా పిలవసాగారు.**

"నేన్రాను! నువ్వెళ్తే వెళ్ళు!!" అన్నాడు బాష్పం చూస్తున్న ఫైల్లోంచి తలెత్తకుండానే.

"అదేమిటో!ఎక్కడికి పిలిచినా వస్తుంటావు. ఇలా ఏ స్వామీజీలో, మాతాజీలో వచ్చినప్పుడు మాత్రం రానే రానంటావు!.. మన సమస్యలకు వాళ్ళు పరిష్కారాలు చూపడంలేదని కోపమా!? అయినా ప్రతివాళ్ళ సమస్యలు వాళ్ళు తీర్చేయగలరా ఏం?... ఆ సమస్యలు ఎదుర్కొనే శక్తి మనకి ప్రసాదిస్తారు అంతే!" అన్నాడు వీలు.

"వెనకటికెవరో ఒక జ్యోతిష్కుడు నీకష్టాలు ఓ ఆర్నెల్లు ఉంటాయి నాయనా...ఆపై వాటికి నువ్వలవాటు పడిపోయి... అవికష్టాలే అనిపించవు! అన్నాట్ట. అలానే ఉంటాయి వాళ్ళ ఆశీర్వచనాలు, అనుగ్రహభాషణలు. అందుకే నేనెప్పుడూ వాళ్ళ దగ్గరకెళ్ళను!" అన్నాడు బాష్పం.

"పోన్లే! ఈసారికి నాకు తోడుగా రారా! ఈ కొత్త మాతాజీలో ఏం మహత్తు ఉంటుందో?" అన్నాడు వీలు.

"అలాగా!? నువ్వెళ్ళి ఆవిడ మహత్తేంటో తెలుసుకుని చెప్పు! అప్పుడు నేను వెళ్తాను." అన్నాడు బాష్పం.

"సరే నీ ఖర్మ! జై మాతాజీ!" అని వీలు ఒక్కడే ఆ సాయంత్రం వెళ్ళి ఆ మాతాజీని కలిశాక, నేరుగా బాష్పం ఇంటికొచ్చాడు.

వస్తూనే... "ఆ మాతాజీ దగ్గరకెళ్ళానా!? అచ్చు మీ ఆవిడలానే ఉన్నారావిడ!" అన్నాడు.

"కదా! అందుకే నేను రానంది. ఆవిడ మా ఆవిడే! టీవీల్లో, యుట్యూబు ఛానెళ్లలో వచ్చే ఆధ్యాత్మిక ప్రసంగాలు, అనుగ్రహ భాషణలు ఏళ్ల తరబడి విని విని, మా ఆవిడే ప్రవచనాలు చెప్పడం మొదలెట్టి... చెప్తూ చెప్తూ చివరికి ఇలా ఓ మాతాజీ అవతారంఎత్తేసింది!" అన్నాడు బాష్పం, కళ్ళలో ఆనందబాష్పాలు నిండగా!

అవి వాళ్ళావిడ మాతాజీ అయినందుకు కాదు... తననలా ఒంటరిగా వదిలి వెళ్ళినందుకు!






# అన్యోన్యం






లక్ష్మీ గాయత్రి
6302555947

**ఎలాగో కాస్త తీరిక చేసుకుంది కొత్త పెళ్లికూతురు. గదిలోకెళ్లి ఫేస్‌బుక్ మెసెంజర్‌లో 'ప్రేమ పిపాసి" నుంచి ఏవైనా మెసేజిలున్నాయా అని ఆతృతగా చూసింది.**


ఒక మెసేజి ఉంది– "ప్రియతమా! మీ బావ నీ మెడకి ఉరితాడు బిగించేశాడా? నేనూ మా మరదలికి బందీనై పోయాను. గుండెనిండా నువ్వు... భార్య స్థానంలో ఆ కోతిమొహంది... ప్రేయసీ, మనిద్దరం కనీసం ఫోటోల్లో కూడా చూసుకోలేదు. ఎంత దురదృష్టం?! ఈ జన్మకింతే ఇలా పాడుకుంటాను...మరుజన్మ ఉంటే నీ కాలిమువ్వనై పుడతాను! కనీసం ఫేస్‌బుక్‌లో మాట్లాడుకుందాం! సఖీ... ఈ మెసేజి చూసిన వెంటనే జవాబివ్వు!"

మెసేజి చదివి గట్టిగా నిట్టూర్చింది కొపెకూ. సాధ్యమైనంత విషాదంగా మొహం పెట్టి సెల్ఫీ తీసుకుంది. దాన్ని స్నేహితురాలికి పంపిస్తూ, ప్రేమపిపాసి సందేశాన్ని కూడా కాపీ చేసి పంపింది.

"నా హృదయం దహించుకుపోతోంది నేస్తం. నన్ను ప్రాణంలా ఆరాధిస్తున్నవాణ్ణి వదులుకుని ఈ పందిమొహం గాడికి పెళ్లాన్నయ్యాను!" అని మెసేజ్ పెట్టింది.

తర్వాత 'ప్రేమ పిపాసి' కి జవాబు టైపు చెయ్యడం ప్రారంభించింది.

"ప్రియా...ఆ గాడిద మొహంగాడి చేత మూడు ముళ్లూ వేయించుకున్నానే గాని నా మనసంతా నువ్వే... 'సన్నజాజి మొగ్గ' అన్న పేరుతో ఉన్న నా ఫేస్‌బుక్ పేజీని ఎప్పుడైతే లైక్ చేస్తూ ఫ్రెండ్‌షిప్ రిక్వెస్ట్ పంపించావో ఆ క్షణమే నువ్వు నా సర్వస్వమైపోయావు. పెద్దవాళ్ల ఒత్తిడికి లొంగి ఈ నంగిరి వెధవని చేసుకోవాల్సి వచ్చింది... ఏం చేస్తాం? ఇన్నాళ్లనుంచీ ప్రేమించుకుంటున్నా నువ్వు చెప్పినట్టు మనం కనీసం ఫోటోల్లో కూడా చూసుకోలేదు. నా హృదయమా, ఇప్పుడైనా నీ ఫోటో పంపు! దాన్ని చూసుకుంటూ ఊహల్లో జీవిస్తా!" మెసేజి చివర్లో నాలుగు ఏడుపు స్మైలీల్ని కూడా జోడించి పంపింది.




తర్వాత సెల్ లోపల పెట్టేసి, అందరూ హౌసీ ఆడుతూంటే తనూ వెళ్లి మొగుణ్ణి ఆనుకుని కూచుని అతడి సరసాలకి మెలికలు తిరిగి నవ్వుతూ... ఓ గంట సేపు హౌసీ ఆడింది. తర్వాత కాసేపున్నాక మళ్లీ నెమ్మదిగా వెళ్లి తన మెసేజికి జవాబు వచ్చిందేమో అని చూసింది... వచ్చింది!

ప్రేమపిపాసి తన లేటెస్ట్ ఫోటో పంపాడు.

"నా మనసంతా నిండిన సన్నజాజిమొగ్గా...నువ్వు కూడా నీ ఫోటో పంపిస్తే నా గుండెగుడిలో ప్రతిష్టిస్తా!" అని మెసేజి కూడా పెట్టాడు. ఆ ఫోటో, మెసేజీ చూశాక... వెళ్ళి హాల్లో పేకాట ఆడుతున్న కొత్త పెళ్ళి కొడుకుని– "ఏవండీ..." అంటూ తియ్యగా పిలిచింది.

అతను తిరిగి చూడగానే... రమ్మంటూ కళ్లతోనే ఆహ్వానించింది.

కొపెకొ నవ్వుతూ లేచి వచ్చాడు. అతను లోపలికి రాగానే తలుపేసేసింది.

మొగుడు ఆశ్చర్యపోయి చూస్తుండగా అతని మీదికి ఒక్క దూకు దూకి షర్టు కాలరు ఒడిసి పుచ్చుకుంది.

"దరిద్రపు వెధవా! నీ అణాకానీ బతుక్కి నువ్వు ప్రేమపిపాసివా?... సినిమా హీరోల్లా వెధవ ఫోజూ నువ్వూ!... ఆ ఫోటో ఇలా ఎంతమందికి పంపించావురా?! తాట తీస్తా ముష్టి నా కొడకా!!"

కొపెకొకి పెళ్లాం తిట్లు ముందు అర్థం కాలేదు. తను ఫోటో పంపిన సన్నజాజిమొగ్గ ఆమేనని అర్థమయ్యాక..."ఓర్నీయమ్మో! నువ్వు సన్నజాజిమొగ్గవిటే?" అంటూ చెయ్యి జాపి పెళ్లాం జడ పుచ్చుకున్నాడు.

ఆ అన్యోన్య దంపతుల్ని పాఠకులు ఆశీర్వదించెదరు గాక!

# రిటర్న్ గిఫ్ట్

ప్రత్యేకబహుమతి
500 రూపాయలు
పొందిన కథ



డాక్టర్ ఎమ్.సుగుణరావు
9704677930

**ఆ పెళ్లికార్డు చూసి ఆశ్చర్యంతో పాటు ఆనందపడింది కుముదవల్లి.**

**సాధారణంగా పెళ్లికార్డులలో 'గిఫ్టులు స్వీకరించబడవు' అని రాస్తారు. కాని ఆ కార్డులో 'గిఫ్టులు స్వీకరించబడును' అని ఉంది.**

**ఆమె ఆనందానికి కారణం భర్తకు ఆ ఊరి నుంచి బదిలీ అయ్యింది.**

కొత్త ఊరికి 'చెత్త'రహితంగా వెళ్లాలని ఆమె సంకల్పం. ఈ ఊరు వచ్చిన తర్వాత నుంచి వెళ్లిన శుభకార్యాలకు వచ్చే రిటర్న్ గిఫ్టులు చాలావరకు ఎక్స్‌ఛేంజ్ ఆఫర్‌లో క్లియర్ చేసింది.

అయితే ఇంకో అరడజను హాట్‌ప్యాక్‌లు మిగిలిపోయి ఉన్నాయి. వాటినన్నిటినీ ప్యాక్ చేయించి ఇచ్చేస్తే ఇక తనింట్లో రిటర్న్ గిఫ్టులు నిల్. తన ఐడియాకు తానే మురిసిపోయింది.

ఆ పెళ్లికార్డువారు గతంలో కూతురు పెళ్లికి వచ్చి రెండు వేల రూపాయిలు చదివించినట్టు గుర్తుంది. ఫర్వాలేదు ఈ హాట్ ప్యాక్‌లు రెండు వేలు ఖరీదు చేస్తాయి అనుకుంటూ వాటిని తనే స్వయంగా అందమైన గిఫ్ట్ పేపర్‌తో ప్యాక్ చేసింది. ఆ ఫంక్షన్‌కు భర్తకు ఖాళీ లేకపోవడంతో తనే వెళ్లింది. తను పెళ్లికొడుకు తరపున వచ్చింది కనుక అక్షింతలు వేసి... దంపతులను దీవించి, ఆ భారీ గిఫ్ట్ పెళ్లికొడుకుకి అందజేసి, హమ్మయ్య... అనుకుంటూ రిలీఫ్‌గా బయటికి వచ్చింది... పెళ్లి భోజనం తిన్న తర్వాత.

✦✦✦



వారం రోజుల తర్వాత భర్త పనిచేసే ఆఫీస్ మేనేజర్ గారి కొడుకు పెళ్లి. భర్త అర్జెంటుగా బయలుదేరదీశాడు. ఇంట్లో గిఫ్టులు లేక పోవడంతో దారిలోనే గిఫ్ట్ కొనుక్కొని వెళ్దాం అన్నాడు. తాము ఉంటోన్న ప్రక్క వీధిలో కొత్తగా వెలసిన గిఫ్ట్‌షాప్ దగ్గర కారు ఆపాడు.

తొందరగా వచ్చేయమని భర్త కంగారు పెట్టాడు. ఆ షాపులో అమ్మాయితో...

"మీరే ఏదో ఒకటి సెలక్ట్ చేయండి! అది కొత్త దంపతులకు ఉపయోగపడేలా ఉండాలి!" అంది కుముదవల్లి.

ఆ అమ్మాయి ఐదు నిమిషాల్లో... ఒక గిఫ్ట్ ప్యాకెట్ పట్టుకొచ్చి ఇచ్చింది.

దాన్ని చూసిన కుముదవల్లి ఈ ప్యాక్‌ను ఎక్కడో చూసినట్టుందే! అనుకుంది. బిల్లు చెల్లించడానికి కౌంటర్ దగ్గరకు వచ్చింది.

కౌంటర్‌లో కూర్చొన్న అమ్మాయిని చూసి షాక్ కొట్టినట్టయ్యింది. ఆ అమ్మాయి తను ఈ మధ్యనే పెళ్లికి వెళ్లిన పెళ్లికూతురు!

తన వంక నవ్వుతూ చూసి- "టైమ్ పాస్ కోసం ఆంటీ. ఆయన డ్యూటీకి వెళ్లిన తర్వాత ఏం చెయ్యను... అందుకే ఈ షాపు పెట్టాం!" అంది.

ఆ గిఫ్ట్ ప్యాకెట్ ఆ షాపులోకి ఎలా వచ్చిందో కుముదవల్లికి అర్థమై తన మీద తనకే జాలి వేసింది.

ఇలా షాక్‌లో ఉన్న కుముదవల్లి... ఆ అమ్మాయి చెప్పిన ధరకు గుడ్లు తేలేసింది.

దాని ఖరీదు రెండు వేల రూపాయిలు... అంటే క్రితంసారి ఆ అమ్మాయి ఇంటివారు తన కూతురి పెళ్లికి చదివించింది అంతే! నీరసంగా నవ్వుతూ కుముదవల్లి బిల్లు చెల్లించి బైటికి వచ్చింది.

కారులో కూర్చోగానే- "మా బాస్ మా అందరికీ గిఫ్ట్ ప్యాకెట్లు తీసుకురావద్దని హుకూం జారీ చేసేడట. ఆ విషయం పెళ్ళి కార్డులో కూడా రాసారు. గిఫ్టులు తీసుకోరు గానీ రిటర్న్ గిఫ్టులు ఇస్తారట. ఆ విషయం ఇప్పుడే మా కొలీగ్ ఫోన్ చేసాడు!" అంటూ నీరసంగా నవ్వాడు, భార్య కొన్న భారీ గిఫ్ట్ చూసి.

రాబోయే గిఫ్ట్ కన్నా ఇప్పుడు వచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్ తలచుకొని నీరసంగా వెనక్కి వాలింది కుముదవల్లి.

# ఆవిడ మా ఆవిడ కాదు






ఓట్ర ప్రకాష్ రావు
9787446026

**వందేభారత్ ఎక్స్‌ప్రెస్సులా వేగంగా పోలీసుస్టేషనులోనికి వచ్చి– "ఇన్స్‌పెక్టర్ సార్! ఆవిడ మా ఆవిడా కాదు!... లేదా మా ఆవిడకు చేతబడి చేసి వుండవచ్చు." వణుకుతూ అన్నాడు మేఘనాథం.**

ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు ఉలిక్కిపడి– "వివరంగా చెప్పండి!" అన్నాడు.

"మా ఆవిడా హైదెరాబాదుకు బంధువుల పెళ్ళికి వెళ్లి తిరిగి వస్తూ వీడియో కాల్‌లో మాట్లాడింది. అప్పుడు పచ్చటి పట్టుచీరలో వుంది. ఒకగంట తరువాత వీడియో కాల్ నందు అదే పట్టుచీరలో మా ఆవిడలాగే వున్నా ఆవిడ మా ఆవిడ కాదు!"

అప్పుడే ఫోను రింగ్ అయింది. అంతే మేఘనాథం తన పంచె విప్పుకోవడం చూసి–

"ఇంతకూ చేతబడి జరిగింది నీకా? మీ ఆవిడకా?" అడిగాడు ఆంజనేయులు.

"సార్! వీడియోకాల్‌నందు పోలీసుస్టేషను చూస్తే అనుమానం కలుగుతుంది. మా ఇంటి గోడలకు తెల్లటి సున్నం వుంది. ఈ పంచె పట్టుకొంటే నేను ఇంటిలో వున్నానని..." అంటూ అక్కడున్న ఇద్దరినీ పంచె పట్టుకోమని సైగచేసాడు. ఇద్దరు పంచె పట్టుకొనగానే, పంచెముందు నిలబడి వీడియోకాల్ ఆన్ చేసి భుజం వరకు ఉండేలా వీడియో కెమెరా వుంచాడు.

"ఏమండీ! నా పర్సు, ఫోన్ ఎవరో దొంగిలించడం వలన మిమ్మల్ని ఇబ్బంది పెట్టవలసి వచ్చింది. బస్టాండు ప్రక్కనే వున్న అంగట్లో పట్టుచీర కొన్నాను. చీర ఇరవై మూడు వేల యినా నా ప్రయాణం ఖర్చులకోసం రెండు వేలు కలిపి అడిగాను. ఇంకా పాతికవేల రూపాయలు పంపలేదా?అంగట్లోనే వున్నాను. అంగడి అతని ఫోనులో మాట్లాడుతున్నాను. చీరకు డబ్బులిచ్చి మన వూరికి బయలుదేరు తాను. తొందరగా పంపండి." అంది.



"పంపుతాను!" అంటూ ఫోన్ ఆఫ్ చేసి, పంచె తీసుకొని కట్టుకున్న తరువాత–

"సార్! మీరు విన్నారు కదా! ప్రమాణం చేసి చెబుతన్నాను... మా ఆవిడ పోలిక వున్నా ఆవిడ మా ఆవిడా కాదు! ఎలా చెబుతున్నానంటే ఒక్క నిమిషం డబ్బు పంపడం ఆలస్యం అయితేనే వెయ్యి తిట్లు తిడుతుంది... ఇంత మృదువుగా మాట్లాడిందంటే...ఇది మా ఆవిడ కాదు!"

మేఘనాథం నిజం చెబుతున్నాడనిపించింది ఇన్‌స్పెక్టర్‌కి.

ఒక్క క్షణం ఆలోచించి 'యురేఖా' అన్నాడు

"మా ఆవిడా పేరు రేఖా కాదు పంకజం!"

మేఘనాదం దగ్గర ఫోను తీసుకొని వీడియో కాల్ వచ్చిన ఆ నంబరు రాసుకొన్నాడు.

కొంత సమయం తరువాత ...

"విజ్ఞానవేత్తలు రోబోలను కనిపెడితే, సైబర్ నేరగాళ్లు ఒక కొత్త టెక్నాలజీ కనిపెట్టారు. ఆ టెక్నాలజీతో మీ ఆవిడ మాట్లాడినట్లు వీడియో సృష్టించారు..."

"మా ఆవిడ కట్టుకున్న పట్టుచీర..."

"హైద్రాబాదులో పెళ్లి మండపం నుండి వెళ్తున్న మీ ఆవిడ ఫోన్ దొంగలించాక మీ ఆవిడ ఫోటో రహస్యంగా తీసుకొన్నారు. మీ ఆవిడ రూపంతో మృదువుగా మాట్లాడినట్లు వీడియో సృష్టించాడు. కాల్ చేసిన నంబరు అనుసరించి సులభంగా మా వాళ్లు అక్కడ వాడిని పట్టుకొన్నారు... ఆ సైబర్ క్రిమినల్ పెళ్ళికానివాడు... అందుకే టెక్నాలజీ ఉపయోగించిన ఆసైబర్ క్రిమినల్‌కు భార్య తన భర్త దగ్గర ఎలా మాట్లాడుతుందోఅవగాహన లేక... మృదువుగా మాట్లాడి... ఫ్రాడ్ వీడియో చేసి దొరికి పోయాడు పాపం!..." అన్నాడు ఆంజనేయులు.






గంగాధర్ వడ్లమన్నాటి
9908445969


# కక్కుర్తి

**"ఏంటి నాన్నా అలా ఉన్నావ్?"**

**"ఏం చెప్పనమ్మా, తెలిసిన అందరినీ కలిసాను. చెప్పులరుగుతున్నాయ్ కానీ అప్పు మాత్రం చప్పున పుట్టడంలేదు. అవతల పప్పన్నం పెట్టే పెళ్ళి తారీఖు దగ్గరవుతోంది. పెళ్ళికి వారం ముందుగా కట్నం ఇవ్వకపోతే, పెళ్ళి కాన్సల్ అని వియ్యంకుడు అన్నట్టుగా ఇందాకే పెళ్ళిళ్ళ పేరయ్యగారు ఫోన్ చేసి చెప్పారు....**

...నా దగ్గర ఉన్న డబ్బుతో మండపం నుండీ పెళ్ళి బాజాల వరకూ అన్నీ పురమాయించేసాను. కానీ కట్నం డబ్బే..." అని కాస్త ఇబ్బందిగా చేతులు నులుముకుని... "ఈ రెండు వారాల సమయంలో పదిహేను లక్షలు తేవడం సులువు కాదనిపిస్తోందమ్మా. అతని కాళ్ళా వేళ్ళా పడి మరి కాస్త సమయం ఇవ్వమని అడుగుతాను. ఒకవేళ పెళ్ళాగిపోతే...సాల్ట్ తినే మనుషులం... ఈ ఇన్‌సల్ట్ తట్టుకుని నలుగురిలో తిరగ్గలమా?" అన్నాడు శేఖరం.

"పోతేపోనీ నాన్నా ఈ సంబంధం! ఇది కాకపోతే ఇంకోటి లేదా మరోటి. అదీ కుదరకపోతే, కోంఠీ సెంటర్లో టీకొట్టు పెట్టుకుని, లారీలా నా కాళ్ళపై తిన్నగా నిలబడి, జీవితాన్ని గూటీ బిళ్ళ ఆడినంత తేలిగ్గా ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకురాగలను. కానీ, కట్నం తీసుకునే వాడ్ని మాత్రం పెళ్ళి చేసుకోలేను. ఈ విషయం నీకు ముందే చెప్పాను. కానీ ఈ రోజుల్లో అవన్నీ జరగవూ అని పిట్టకథ చెప్పి, నీ మీద ఒట్టు పెట్టుకుని, నా మనసు నొప్పించి మరీ ఒప్పించావ్. సరే ఇదీ మన మంచికే, ఇప్పుడైనా నా మనసుకి కంచె వేయకుండా, కట్నం అడిగే వాడి ముందు తల వంచకండా, వాళ్ళ సంబంధం వద్దని బల్లగుద్దినట్టు చెప్పేయ్ నాన్నా!" అంది లలిత.



"సిల్లీగా మాట్లాడకు! యవ్వారం ఇంత ముదిరాక, అలా చెప్పడం ఇపుడెలా కుదురుతుంది? ఇప్పటికే నిశ్చిత్తార్థం కూడా అయిపోయింది. 'తాహతు లేనపుడు ఆహా... ఓహో అని గంతులేసి మరీ ఈ సంబంధం ఎందుకు ఓకే చేసుకున్నారు?...' అని అందరూ విరుచుకుపడి పోతారు." అన్నాడు.

తండ్రి మాటలు విన్న లలిత ఓ క్షణం ఆలోచించి– "అయితే దీనికో పరిష్కారం ఉంది. దాంతో ఒక్క తూటాకి రెండు పిట్టల్లా, నీ కట్నం సమస్యా ప్లస్ నా కట్నం తీసుకునే వాడ్ని చేసుకోకూడదనే సిద్ధాంతం... రెండూ కలిసి వస్తాయి!' చెప్పింది.

"ఏంటమ్మా అది?"

"పెళ్ళికి సంబంధించిన పనుల గురించి కంటే, కట్నం డబ్బుల గురించే... ఎక్కువగా అడుగుతున్నారూ... ఇలా డబ్బుకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే మనుషుల మధ్య, రేపు నా కూతురు సుఖపడుతుందని నాకు నమ్మకం లేదు. కనుక ఈ సంబంధం మాకొద్దూ అని చెప్పేయ్!" అంది లలిత.

కాస్త బలవంతంగా సరే అని లలిత చెప్పినట్టే పెళ్ళిళ్ళ పేరయ్యకి ఫోన్ చేసి చెప్పాడు శేఖరం.

ఫోన్ చేసిన కొద్దిసేపటికే పెళ్ళిళ్ళ పేరయ్య శేఖరం ఇంటికి వచ్చేసాడు.

లలిత కాస్త భయపడుతూనే– "అంకుల్ మీరు నన్ను క్షమించాలి!" అని అంటుండగానే పెళ్ళిళ్ళ పేరయ్య బేలగా మొహం పెట్టి... శేఖరం చేతులు పట్టుకుని–

"మీరే నన్ను క్షమించాలి. ఎందుకంటే... మీక్కాబోయే వియ్యంకుడు, ఫలానా సమయానికి కట్నం డబ్బు ఇవ్వకపోతే పెళ్ళి కేన్సిల్ చేయమని నాకు చెప్పలేదు... అలా చెప్పింది నేనే. ఆ మాటకి వస్తే, అసలు అతను కట్నమే వద్దనేశాడు. ఆడపిల్ల తండ్రులు ఇప్పుడు కాకపోతే ఎప్పుడిస్తారూ అని నేనే నా కమీషన్ కక్కుర్తి కోసం అతన్ని కట్నానికి ఒప్పించాను. ఇప్పుడు మీరిలా అన్నారని అతని ఇంటికి వెళ్ళి చెప్పే చెప్పగానే...

నీలాంటి కమీషన్ కక్కుర్తి మధ్యవర్తుల వల్లే, ఆడపిల్లల కట్నాలు ఆకాశాన్నంటుతున్నాయ్ అని వంగదీసి వీపు మీద నాలుగు గుద్దులు గుద్దేసాడు. మీరిప్పుడు నన్ను క్షమించి... ఈ సంబంధం కలుపుకోకపోతే... నా పొట్టమీద కూడా కొడతానన్నారు!..." చెప్పడంతో...

మరోసారి తండ్రీకూతుళ్ళిద్దరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకుని... పళ్ళు బయట పెట్టకుండా కళ్ళతో నవ్వుకున్నారు.

# బోల్తా కొట్టిందిలే బుల్ బుల్ పిట్ట






కె.వి.సుమలత
9492656255

**గుడిలో ఆధ్యాత్మిక ప్రవచనాలు జరుగుతున్నాయి. శ్రీమతి సుబ్బలక్ష్మిగారు విచ్చిన్నమవుతున్న కుటుంబ బంధాల అంశం మీద అనర్గళంగా ప్రసంగిస్తున్నారు. ఆవిడ చెప్పే విధానం అందరినీ ఆకట్టుకుంటుందని హాలంతా జనంతో కిక్కిరిసిపోయింది.**

గిరిజ, రమ్య కాస్త ఆలస్యంగా వచ్చారు. ముందు వరసలో రెండు కుర్చీలు ఖాళీగా కనిపించాయి. "అత్తయ్యా! అక్కడ ఖాళీగా ఉన్నాయి వెళ్దాం పదండి" అంది రమ్య.

గిరిజ ముందు నడుస్తుంటే ఆమెకు ఎవరినీ తగలనివ్వకుండా రమ్య చేతులు అడ్డుపెడుతూ వెనుక నడుస్తోంది. అనుకోకుండా సుబ్బలక్ష్మి దృష్టి వాళ్ల మీద పడింది. రమ్య కుర్చీ దగ్గరకు రాగానే తన చేతిలోని కర్చీఫ్‌తో కుర్చీని తుడిచింది. గిరిజ అందులో కూర్చుంది. పక్కకుర్చీలో కూర్చున్న రమ్య మాటి మాటికి అత్తగారిని చూస్తూ వెనుక, ముందుకు కూడా చూస్తోంది. సుబ్బలక్ష్మి వాళ్లను గమనిస్తూనే మాట్లాడుతోంది.

సుబ్బలక్ష్మికి వాళ్ళిద్దరి ప్రవర్తన వింతగా అనిపిస్తోంది.

"నాకు దాహంగా ఉంది. మంచినీళ్లు తెస్తావా?" కోడలిని అడిగింది గిరిజ.

"అమ్మో! మిమ్మల్ని ఒంటరిగా వదిలిపెట్టి నేను వెళ్ళను. ఇద్దరం కలిసి వెళ్దాం పదండి" అంది రమ్య.



గిరిజ మాట్లాడకుండా లేచింది. ఇద్దరూ లేచి మంచినీళ్లు పెట్టున్న బల్ల వైపుకు నడుస్తున్నప్పుడు అత్తగారిని జాగ్రత్తగా ఎవరూ తగలకుండా ఉండేందుకు రమ్య జాగ్రత్తలు తీసుకుంది. మంచినీళ్ళ గ్లాసు ఆవిడ చేతికి అందించి తాగుతుంటే నీటి చుక్కలు మీద పడకుండా తన కర్చీఫ్ అడ్డం పెట్టింది. తిరిగి తమ కుర్చీల దగ్గరకు రాగానే యథాప్రకారం కుర్చీని తుడిచి అత్తగారిని కూర్చోబెట్టి తను మళ్ళీ చుట్టూ చూస్తూ కూర్చుంది.

సుబ్బలక్ష్మి వారిని చూస్తూ తన కుతూహలాన్ని ఆపుకోలేకపోయింది. వెంటనే వారిద్దరినీ దగ్గరకు రమ్మని మైకులో పిలిచింది. ఇద్దరూ అందరినీ దాటుకుంటూ స్టేజీ దగ్గరకు వెళ్ళారు. రమ్య మళ్ళీ మునుపటి జాగ్రత్తలు తీసుకుంటూ నడుస్తోంది.

"అమ్మాయ్! ఈవిడ నీకేం అవుతుంది?" ఆత్రుతగా అడిగింది సుబ్బలక్ష్మి.

"మా అత్తగారు..." అంది రమ్య.

"సభాసదులారా! ఇప్పటి వరకు నేను నేటి సమాజంలో కుటుంబ బంధాలు ఎంత పలుచబడ్డాయో మీకు వివరించాను. కానీ ఇంకా అక్కడక్కడ ఇలాంటి అత్తా, కోడళ్ళు ఉండబట్టే అనుబంధాలు, ఆత్మీయతలు కనిపిస్తున్నాయి. ఇందాకటి నుండి వీళ్లిద్దరినీ నేను గమనిస్తున్నాను. ఈ అమ్మాయి అత్తగారిని ఎంత పదిలంగా చూసుకుంటుందో చూస్తుంటే ముచ్చటగా అనిపిస్తోంది. అత్తగారి మీద ఈగను కూడా వాలనివ్వడం లేదు... ఆవిడ లేచి కూర్చున్న ప్రతీసారి కర్చీఫ్‌తో తుడుస్తోంది." సంబరంగా చెప్తోంది సుబ్బలక్ష్మి.

రమ్య ముఖం వెయ్యి వోల్టుల బల్బులా వెలిగి పోయింది. ఆనందంతో మెలికలు తిరుగుతూ సుబ్బలక్ష్మి వైపుకు నవ్వుతూ చూస్తోంది.

"ఇప్పుడు మీరు చెప్పండమ్మా! ఇలాంటి కోడలు మీకు దొరికినందుకు మీ సంతోషాన్ని అందరితో పంచుకోండి" మైక్ ముందుకు జరుపుతూ ఉద్వేగభరితంగా అంది సుబ్బలక్ష్మి.

గిరిజ ముఖంలో కత్తి వేటుకు నెత్తురుచుక్క లేదు.

అలాగే కోడలిని, సుబ్బలక్ష్మిని మార్చి మార్చి చూస్తోంది.

"మీ మధ్య బంధం గురించి మీరు చెప్పే మంచి మాటలు విని... ఇక్కడున్న అత్తలు, కోడళ్ళు నేర్చుకుంటారు!" మళ్ళీ అంది సుబ్బలక్ష్మి.

"అమ్మా! ఈ చీర మా కోడలిది, నా మెడలో గొలుసు కూడా మా కోడలిదే!... చీరెక్కడ మురికవుతుందోనని కుర్చీ తుడుస్తుంది... గొలుసెవరైనా కాజేస్తారేమోనని కాపాలా కాస్తుంది. మీరేమో నాకు సేవలు చేస్తుందని బాగా పొగుడుతున్నారు. దానికి నేను సేవలు చేయకపోతే సరి!" అంది గిరిజ.

ఆఁ! నోట్లోకి దోమలు దూరినా సుబ్బలక్ష్మికి తెలియడం లేదు.

ప్రత్యేకబహుమతి 500 రూపాయలు పొందిన కథ

# సం'తాపం'



చలపాక ప్రకాష్
9247475975

**దశాబ్దాలకు పైగా అనేక పత్రికలలో కవిత్వం రాస్తూ ప్రఖ్యాతిగాంచిన ఓ కవి గారు అనారోగ్యంతో ఆరోజు మరణించారు.**

**ఇక రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షునికి ఒకటే ఫోన్ల మీద ఫోన్లు.**

"ఆ ప్రఖ్యాత కవి గారు చనిపోయారు కదా... సంతాప సభ పెడతారా? ఎప్పుడు పెడతారు? ఎక్కడ పెడతారు?" అని ఒకరు...

"ఆ చనిపోయిన కవిగారు తన కవిత్వం గురించి తాను పొగుడుకోవడమే గాని... ఇతర కవుల సభలకు అసలు వచ్చేవాడే కాదు... అటువంటి ఆయనకి సంతాపసభ ఎందుకని?" మరొకరు...

ఇంకొక సభ్యుడు అయితే ఏకంగా ఇలా నిలదీశాడు–

"బ్రతికున్నప్పుడు ఆయన్ని తెగ పొగిడేవారు. చనిపోయాక కనీసం సంతాపం సభ పెట్టే దిక్కేలేదా? ఆయన మీ సంఘంలో పదవి కూడా ఉంది కదా... మీకు ఆ బాధ్యత లేదా?" అని ఫోన్లో కోపంతో ఊగిపోయాడు.

ఇటువంటి ఫోన్ల మధ్య ఏమి చేయాలో... ఏం చేయకూడదు అర్థం కాక... చివరికి ఒక నిర్ణయానికి వచ్చి... ఎట్టకేలకు సంతాప సభ పెట్టడానికి తీర్మానించుకున్నాడు ఆ అధ్యక్షుడు.

సెక్రెటరీకి ఫోన్ చేసి హాల్ బుక్ చేసి, సభకు కావలసిన ఏర్పాట్లు చేయమన్నాడు.

అలాగే సంతాప సభ పెట్టిన విషయం సభ్యులు, ఇతర కవులకి తెలియజేసే విధంగా పేపర్ ప్రకటన ఇవ్వమని... అలాగే అందరికీ ఫోన్లో మెసేజ్ పెట్టమని పురమాయించాడు.


ఎట్టకేలకి సంతాప సభ ఖరారు చేసిన రోజు వచ్చింది.

సభ ప్రారంభమవాల్సిన సమయం దాటిపోయింది.

పట్టుమని ఐదు మంది కూడా ఆ సభలో లేరు.

పేపర్ ప్రకటన ఇప్పించి.. 200 మందికి పైగా ఫోన్లు చేయించి... ఫోన్లో మెసేజ్లు పెట్టించినా ఆ 'ప్రముఖు'ని సంతాప సభకు సానుభూతితో వచ్చినవాళ్లు కరువైపోయారు.

చివరికి ట్విస్ట్ ఏమిటంటే.. 'సంతాప సభ పెట్టే దిక్కే లేదా?' అని నిలదీసిన వ్యక్తి కూడా అయిపూ అజా లేకపోవడంతో నీరసంతో తల పట్టుకున్నాడు ఆ సంఘం అధ్యక్షుడు.



# విలువలు






తులసి బాలకృష్ణ
8790115544

**"గంగి గోవు పాలు గరిటెడైనను చాలు - కడివిడైననేమి ఖరము పాల... భక్తి కలుగు కూడు పట్టెడైనను చాలు... విశ్వదాభి రామ వినుర వేమ!" పద్యం శ్రావ్యంగా చదివి... "గరిటెడు ఆవు పాలకి కుండెడు గాడిద పాలు సమానమా... ఎందుకవీ?.... శుద్ధ వేస్ట్!" అంటూ అర్థం వివరించి....**

తన అలవాటు ప్రకారం పిల్లలందర్నీ నవ్వించి పంపడానికి... "శ్రద్ధగా నేను చెప్పిన పాఠాలని ఒంట పట్టించుకున్న మీలాంటి విద్యార్థులు నలుగురు... నా దగ్గరకి ట్యూషన్‌కి వచ్చినా చాలు కాని మన ఆదయ్యగాడి లాంటి విద్యార్థులు వందమంది వస్తే మాత్రం ఏం లాభం? వాళ్ళు గాడిదలతో సమానమన్న మాట!" అని జోక్ చేసారు ప్రకాశం మేష్టారు.

పిల్లలందరూ ఆదయ్య వైపు చూస్తూ పగలబడి నవ్వారు.

ఆదయ్య మొహం సిగ్గుతో తొక్క చెక్కేసిన కందగడ్డలా ఎర్రబడిపోయింది.


"ఎల్లుండి నుంచీ మీ పరీక్షలు. రేపు నేను ట్యూషన్ క్లాసులు ఇంకా తీసుకుని, మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. అలాగే నా అంతట నేను 'ఇంత' అని అడిగి... ఫీజు తీసుకోననీ మీకు తెలుసుగా! రేపు మీరు ఇవ్వ గలిగినంత మొత్తాన్ని పొట్లం కట్టి తెచ్చి ఈ డబ్బాలో వేయండి!" అన్నారు మేష్టారు.

మర్నాడు... అందరు విద్యార్థులూ తాము తీసుకొచ్చిన నోట్ల పొట్లాలని డబ్బాలో వేసారు.

ఆఖరున వచ్చిన ఆదయ్య ఓ బుల్లి సీసాతో పాలు తీసుకొచ్చి, మేష్టారి ముందు పెట్టాడు.

"ఏంట్రా ఇదీ?!!" అన్నారు మేష్టారు తెల్లబోయి.

"మీ ఆవిడ గారికీ, పిల్లలిద్దరికీ కూడా ఆస్తమా అన్నారుగదండీ మేష్టరుగారూ... ఏ డాక్టరూ తగ్గించలేక పోతన్నాడనీ సెప్పారుగా! ఒక్కొక్కరికీ అర సెమ్చాడు ఈ పాలలో నాలుగు సెంచాల మామూలు పాలో, నీళ్ళో కలిపి తాగించండి. రొండు మోతాదులు పుచ్చుకున్నాక తగ్గక పోతే నన్నడగండి. మీ సెప్పుతో కొట్టుకుంటా!...



ఆవు, గేదె పాల్లాంటియి కాదండీ. గొప్ప నెంబర్‌ఒన్ ఔసధవండియి... ఈ పాలు అంత సులబంగా ఈ రోజుల్లో ఎక్కడపడితే అక్కడా దొరక వండి. మా అయ్య ఊరూరా తిరిగి ఈ పాలమ్మే మమ్మల్ని పోసిస్త న్నాడండి. కారు కొన్నాడండీ... రొండు బంగ్లాలు కూడా కట్టాడండి! సా...లా ఖరీదండియి. ఆఁయ్!" అన్నాడు యాదయ్య తలెగరేస్తూ.

"అబ్బా!... ఏం పాలురా ఇవీ..?!" అన్నారు మేష్టారు సీసాని వింతగా చూస్తూ... ఎద్దేవాగా.

"గాడిద పాలండి!" అన్నాడు యాదయ్య, నిబ్బరంగా నిలబడి, వివేకా నందుడి ఫోజులో చేతులు కట్టుకుని. అదిరిపడ్డ మేష్టారికి గంట దాకా మాట పెగల్లేదు.




# పులి - మేక



వాసం నాగరాజ్
9440339098

**రాజు, శేషు క్రికెట్ ఆడుకుంటున్నారు. వారి ఆటలోకి పిల్లి పరిగెత్తుకుంటూ వచ్చింది. దాన్ని చూసి రాజు, శేషు ఆశ్చర్యపోయి ఆట ఆపేసి పిల్లినే చూస్తున్నారు.**

వారి ఆశ్చర్యానికి కారణం చెప్పలేదు కదా?... పరిగెత్తుతున్న పిల్లిని వెంబడిస్తున్నది కోడి. వాటిని చూసి నోరు తెరిచిన శేషుని తట్టి, నోరు మూసుకో రా ఈగలు దూరుతాయి అన్నాడు రాజు.

"ఒరేయ్! ఇదేమి వింత రా నేనెప్పుడూ చూడలేదు!" అన్నాడు శేషు.

"ఇదేమీ వింత కాదులేరా ఇంతకన్నా పెద్ద వింత నేను రోజూ చూస్తున్నాను."

"హఁ! రోజూ చూస్తున్నావా ఏంటా వింత?"

"మేక పులిని ఆడించే వింత!"

"ఓసోస్ సొల్లు చెప్పకు రా!"

"సొల్లు కాదురా పచ్చి నిజం!"

"నేను నమ్మను!"

"ప్రత్యక్షంగా చూపిస్తాను!"

"ఏంటి?!"


"నిజం రా పద చూపిస్తాను!"

"సరే పద!"

రాజు శేషులు, రాజు ఇంటికి వెళ్లారు.

రాజు శేషుని సోఫాలో కూర్చోబెట్టి లోపలికి వెళ్లి లాప్టాప్ తీసుకొని వచ్చి శేషు పక్కన కూర్చున్నాడు.

"ఓసోస్ ఏఐ వీడియోలో చూపిస్తావా? ఇదేం పెద్ద విశేషం కాదులేరా!...లాప్టాప్‌ని చూసి నిరాశగా అన్నాడు శేషు.



"కాస్త ఆగరా! ఎందుకంత తొందర!" అంటుండగా....

"ఏవండీ కూరగాయలు తరగకుండా ఇలాగే వదిలేసారు. బట్టలు సగంలో వదిలారు, తలనెప్పిగావుంది కాఫీ పెట్టమంటే దానికి దిక్కులేదు ఎక్కడా...." అంటూ రాజుగాడి తల్లి భర్తని ఏదో తిట్టబోతుండగానే... సర్రునా పరిగెత్తుకుంటూ వచ్చాడు రాజుగాడి తండ్రి, వస్తూనే భయంగా–

"బాత్రూంకి వెళ్లానే... ఇదిగో ఇప్పుడే చేస్తాన"ంటూ కిచెన్లోకి వెళ్ళాడు.

వారినే చూస్తున్న శేషుని–"ఒరేయ్ అటెందుకు చూస్తున్నావురా! ఇదిగో ఇలా చూడు!" అంటూ శేషుకి రాజు లాప్‌టాప్‌లో ఏదో ఓపెన్ చేసి చూపించాడు.

"ఇదేంటి?" అన్నాడు కనుబొమ్మలు ముడేస్తూ శేషు.

"రాశి ఫలాలు!"

"ఎవరివి?"

"ఇది– మేషం... ఇది 'సింహం! మేషరాశి అంటే మేక మా అమ్మది!... సింహారాశి అంటే సింహం మా నాన్న! హ్హ!"

"మేక పులిని ఆడించడం నిజమేరోయ్!" అన్నాడు శేషు రాజుని దీనంగా చూస్తూ.

# సహజ వైద్యం

ప్రత్యేకబహుమతి 500 రూపాయలు పొందిన కథ



చయనం అరుణాశర్మ
8374084741

**ఆగకుండా పెరుగుతున్న తన శరీరానికి అడ్డకట్టవేసి స్లిమ్‌గా అందంగా తయ్యారవ్వాలనుకుంది సంధ్య. యూట్యూబులో వీడియోలు చూస్తూ లీటర్లకొద్దీ నీళ్ళు త్రాగేది. వికారంతో పొట్ట ఉబ్బుతోంది కానీ ఫలితం లేదు.**

చిరు ధాన్యాలు తినమని ఎవరో సలహా ఇచ్చారు ఆమెకి. రాగులు, జొన్నలు, సజ్జలు వంటి చిరు ధాన్యాలు తిన్నా ప్రయోజనం లేకపోయింది. పచ్చి కూరలు తినమని మరొకరి సలహాతో, పచ్చి కూరలు కరకర నమలడం మొదలు పెట్టింది.

✦✦✦

“ఆకులు అలమలు కష్టపడుతూ తింటున్నాను. ఏమీ ప్రయోజనం కనిపించడంలేదు!” అంటూ పక్కింటి సరళతో బాధపడింది ఒకరోజు.

“ఇలా ఎన్నాళ్ళు తినగలవు? కొత్తగా ఒక ఆశ్రమం పెట్టారట... అక్కడ సహజ రీతిలో వెయిట్ లాస్ ట్రీట్మెంట్ చేస్తారట. అక్కడకి వెళదాము!” అంది పక్కింటి సరళ.

ఆరునెలల ప్యాకేజ్‌కి అమౌంట్ కట్టి ఆశ్రమంలో చేరారు ఇద్దరూ.

ఆరునెలలు పూర్తి అయ్యాయి.

భార్యను ఇంటికి తీసుకు రావడానికి సుబ్బారావు ఆశ్రమానికి చేరుకున్నాడు....


ఆశ్రమం పక్కనే వున్న హోటల్‌లో టిఫిను తిన్నాడు. గారెలు, మసాలా దోశ అల్లం పచ్చడి, కొబ్బరిపచ్చడి తృప్తిగా తిని లోపలకు వెళ్ళిన సుబ్బారావు అవాక్కయ్యేడు.

సంధ్య, సరళ ఇంకా కొందరు దంచుతూ రుబ్బుతూ కొంతమంది తిరగళ్ళతో విసురుతూ కన్పించేరు. భర్తను చూసిన సంధ్య, పరుగున చెమట తుడుచుకుంటూ భర్త వద్దకు వచ్చింది

“మెరుపు తీగెలా వున్నావే!” భార్యను సంబరంగా చూస్తూ అన్నాడు సుబ్బారావు.

“పప్పు రుబ్బిస్తారు. పిండి విసరడం, వడ్లు దంచడం చెయ్యాలి. అంత డబ్బూ తగలేశాను. సహజమైన పద్ధతులంటూ... మా చేత ఈ బండ చాకిరీ చేయిస్తున్నారు. మా కష్టంతో హోటల్ బ్రహ్మాండంగా నడుపుకుంటూ డబ్బు సంపాదిస్తున్నారు!” అంటూ భోరుమంది.

“ఇదే పని ఇంట్లో చేసుకొంటే పుణ్యం పురుషార్థం రెండూ దక్కేవి, ఇంటికెళ్దాం పదండి!” అంది సంధ్య.








తెలికిచెర్ల విజయలక్ష్మి
9301421243

# చురక

**కాలింగ్ బెల్ శబ్దం అవుతుంటే తలుపు తీసిన కామాక్షి, భర్తను చూసి...**

**"ఏమండీ, ఎదురింటి ప్రమీల వాళ్ళాయన బాత్రూంలో జారి పడి, కాలు విరగొట్టుకున్నాట్ట!" అంది.**


"అయ్యో...! సమయానికి నేను ఊళ్ళో లేను. వుండి వుంటే ఏదైనా సహాయం చేసేవాడిని. సరే, ఇప్పుడే పలకరించి వస్తాను వుండు!" అంటూ ఎదురింటి వైపు వెళ్ళబోతున్న భర్తను ఆపుతూ...

"విషయం పూర్తిగా వినండి!" అంది స్వరం పెంచుతూ భార్యామణి.

"చెప్పు, అయితే!" అంటూ కూర్చున్నాడు కనకారావు.

"నిన్నటి రోజు అన్నయ్య గారికి డిశ్చార్జ్ చేశారని చూడటానికి వెళ్ళానా! ఒకబ్బాయి చకచకా పనులన్నీ చేస్తున్నాడు. 'ఎవరూ...?' అంటూ అడిగాను. 'పాతికవేలు జీతంతో కేర్ టేకర్ ని పెట్టి వెళ్ళాడు మా అబ్బాయి. మా గోదారోళ్ళ పిల్లాడే. గోదారోళ్ళ మనసులు గొప్పవి!' అంటూ బడాయి కబుర్లు చెప్తోంది ప్రమీల!" అంది అక్కసు వెళ్ళబోస్తూ కామాక్షి.

"వాళ్ళబ్బాయి చేసింది మంచి పనే. ఇందులో నీకెందుకు కడుపు మంట?" అన్నాడు కనకరావు.



"కొడుకు సంపాదిస్తున్న డబ్బులు అనవసరమైన వాటికి తగలేస్తూ బడాయి కబుర్లు చెప్పేబదులు, భర్తకి సేవ చేసుకుంటే పుణ్యం పురుషార్థం వచ్చేది కదండీ!..." అంటున్న భార్య మాటలకు కాసేపు ఆలోచించి...

"క్రితం నెలలో మీ చెల్లి వాళ్ళాయనకు ఏక్సిడెంట్ అయి, కాలు విరిగి మంచం ఎక్కితే...'ఇలా చాకిరీ చేస్తుంటే నీ ఆరోగ్యం ఏమౌతుందీ?' అంటూ కేర్ టేకర్ని పెట్టించి, మీ చెల్లెలికి ఆ పుణ్యం దక్కకుండా చేశావు కదే!" అంటున్న భర్త మాటలకు బిత్తరచూపులు చూస్తూ నిలబడిన భార్యకు దగ్గరగా రెండు అడుగులు వేసి... "ఏంటీ...! అలా చలనం లేకుండా వుండిపోయావు. నేనేమైనా తప్పు మాట అన్నానా!" అంటున్న భర్త మాటలు వినిపించనట్టు...

"అయ్యో...పాపిష్టిదాన్ని. ప్రయాణం చేసి వచ్చిన మీకు కాఫీ అయినా ఇవ్వకుండా అలా నిలబెట్టేసాను. వుండండి, కాఫీ తెస్తాను!" అంటూ వంటగది వైపు హడావిడిగా వెళ్ళిపోయింది కామాక్షి.

# 'పూల' రంగడు






డి.వి.డి. ప్రసాద్
9437094331

**కాలేజీ తెరిచిన మొదటి రోజే పూల చొక్కా వేసుకొని ముందుకి పోతున్న అబ్బాయిని చూడగానే సీనియర్ సీతారాంకి ఒళ్ళు మండింది. "సీనియర్స్ అయిన మమ్మల్ని పట్టించుకోకుండా 'పూలరంగడులా' ఎక్కడికి దూసుకుపోతున్నావు?" దారికి అడ్డంగా నిలబడి దురుసుగా అన్నాడు.**


సీతారాంని, అతని బృందాన్నీ చూడగానే తనని ర్యాగింగ్ చెయ్యడానికి ఆపారని అర్థమైంది ఆ కొత్త అబ్బాయికి. అమాయకంగా మొహంపెట్టి– "నా పేరు పూలరంగడు కాదు. ఒట్టి రంగడు! అది పిలిచే పేరు, అసలు పేరు రంగనాథ్." చెప్పాడు మెల్లగా.

"ఓహ్! పూలరంగడిలా తయారై కాలేజీకి వస్తే పూలరంగడనుకున్నాంలే! అయితే ఒట్టి రంగడన్నమాట!" వెకిలిగా నవ్వుతూ రంగడి ముందుకి వచ్చాడు సీతారాం.

సరిగ్గా అప్పుడే వాళ్ళ ముందు నుండి అమ్మాయిల బ్యాచ్ వెళుతూండటం చూసిన సీతారాంకి అతన్ని ఆటపట్టించడానికో అదిరిపోయే ఆలోచన తట్టింది.

"చూడు పూలరంగడూ! అదే...రంగనాథ్! ఆ వెళ్తున్న అమ్మాయిల్లో నీలంరంగు డ్రస్ వేసుకున్న అమ్మాయికి ఈ గులాబి పువ్వు అందించాలి. అలా చెయ్యలేకపోతే, రోజంతా ఎండలో ఇక్కడే ఒంటికాలిమీద నిలబడాలి సుమా!" అని హెచ్చరించి సీతారాం అతని చేతికో పువ్వు అందించాడు.

నీలంరంగు దుస్తులు వేసుకున్న అమ్మాయి ఫైర్ బ్రాండ్ ఝాన్సీ అని... అలా ఇంతకు ముందు రోజాపువ్వు అందించిన వాళ్ళ చెంప పగలగొట్టిందని పాపం రంగడికి తెలియదు. ఆ విషయం తెలిసిన... సీతారాం మాత్రం తమాషా చూడటానికి తన బృందంతో... దూరంగా వెళ్ళి నిలబడ్డాడు.



'తప్పదా!' అన్నట్టు సీతారాం కేసి జాలిగా ఓసారి చూసి అటువైపు కదిలాడు రంగడు.

చిత్రం! అతని దగ్గర నుండి చిరునవ్వు నవ్వుతూ రోజాపువ్వు అందుకొని... తలలో ముడుచుకుంది ఝాన్సీ. అది చూసి సీతారాం కళ్ళు బైర్లు కమ్మాయి. కలా నిజమా... అని కనులు నులుముకొని మరీ చూసాడు.

పని పూర్తి చేసుకొని అతని వద్దకు చేరిన రంగడ్ని అపనమ్మకంగా చూసాడు.

"ఝాన్సీ చేతికి గులాబి పువ్వు ఇవ్వడం గొప్ప కాదు, అందరికన్నా ముందు నడుస్తున్న చండీప్రియకియ్యి చూద్దాం!" ఛాలెంజ్ చేస్తూ అన్నాడు చెంగల్రావు.

ఇబ్బందిగా మొహంపెట్టి మళ్ళీ అక్కణ్ణుంచి కదిలాడు రంగడు.

ఆశ్చర్యం! చండీప్రియ కూడా చడీచప్పుడూ లేకుండా అతణ్ణుంచి రోజాపువ్వు నవ్వుతూ అందుకుంది. ఆమె మాత్రమే కాదు... ఆ తర్వాత, కరాటే కమలకూ, రౌడీరాముడి చెల్లెలు రమకూ, జగడాల జానకికీ కూడా పువ్వులు అందించినా ఎవ్వరూ అతన్ని ఏమనలేదు. ర్యాంగింగ్ చేసి, తమాషా చూడాలనుకున్న సీతారాం బృందానికి నిరాశ ఎదురైంది.

ఇదంతా గమనిస్తూన్న సహదేవరావుకి సందేహం వచ్చి రంగణ్ణి అడిగాడు–

"ఏం మ్యాజిక్ చేసావు నువ్వు? నిన్నేమనకుండా ఎలా పూలు తీసుకున్నారు?" అని.

"ఏం లేదు!...నేను పువ్వుల పూర్ణయ్య అబ్బాయిని. మాకు 'కొమ్మాపల్లి' సెంటర్లో పూల దుకాణం ఉంది. నాన్నగారికి కుదరనప్పుడు నేనే దుకాణంలో కూర్చుంటాను. ఆ విధంగా అమ్మాయిలందరితోనూ నాకు పరిచయం ఉంది. ప్రతీసారీ డబ్బులు పుచ్చుకొని వాళ్ళకి పువ్వులు అమ్మే నేను, ఈ రోజు ఊరికే ఇస్తే తీసుకోక ఏం చేస్తారు?" అని ఎదురు ప్రశ్న వేసేసరికి తెల్లమొహం వేసాడు సహదేవరావు.

అతన్నలాగే వదిలేసి ఈలవేసుకుంటూ కాలేజీలోకి ప్రవేశించాడు 'పూల' రంగడు.

# పదానందం 19



కూర్పు: పోపూరి విశ్వనాథ్, 9133197111

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | ■ | 3 | | 4 |
| | ■ | ■ | 5 | | | ■ | |
| 6 | | 7 | | ■ | 8 | | |
| | ■ | | ■ | ■ | | ■ | |
| ■ | 9 | | ■ | 10 | | 11 | ■ |
| 12 | | ■ | 13 | | ■ | 14 | |
| | ■ | 15 | ■ | 16 | | | ■ |
| 17 | | | | | ■ | 18 | |

**ఆధారాలు:**

**అడ్డం:**

1. కోమలం (4)
3. మిక్కిలి విస్తారం, అవధులులేని (3)
5. విధానం (3)
6. అనుకోకుండా జరిగినది (4)
8. సంతాపం (3)
9. ఉగాదికి ఈచెట్టుపూత తినాల్సిందే (2)
10. సర్వాధికారాలను తన గుప్పెట్లో పెట్టుకున్న నాయకుడు (3)
12. అల్లరి (2)
13. రేపటికోసం దాచుకోవడం (2)
14. తిరుమల అనగానే గుర్తుకొచ్చేప్రసాదం (2)
16. పులి అరుపు అటునుంచి వస్తోంది (3)
17. మహాకవి కాళిదాసు రచించిన గొప్పకావ్యం తిరగబడింది (5)
18. దీనికి లోకం దాసోహం (2)

**నిలువు**

1. సులువు (4)
2. వణుకుడు, గగుర్పాటు (పైకి) (3)
3. .... ధూర్తలక్షణం అని సామెత (5)
4. పైకి ఎల్లప్పుడు (4)
7. పడమర సరిగాలేదు (3)
9. వడి, త్వరితం (2)
10. ఇదే ప్రధానమని నానుడి (4)
11. దిండు (4)
12. కోపంతోకూడిన వేగిరపాటు (3)
15. నవ్వు (2)

**సమాధానం వచ్చే సంచికలో**

**గత సంచిక సమాధానం**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 మే | లు | 2 కొ | లు | 3 పు | ■ | 4 తా | 5 వి |
| ధా | ■ | ర | ■ | 6 న | త్తి | ■ | ప |
| వి | ■ | 7 క | ల | రా | ■ | 8 వి | త్తు |
| ■ | 9 సి | రా | ■ | 10 వృ | త్తా | తం | ■ |
| 11 పా | ■ | 12 ని | ర్మి | తం | ■ | డ | ■ |
| 13 వు | లు | కొ | ■ | ■ | 14 శి | వా | రు |
| కో | ■ | 15 య్యి | 16 శ | ■ | ■ | దం | ■ |
| 17 ళ్ళు | కు | ■ | 18 శి | ఖం | డి | ■ | 19 స్త్రీ |

మనోవికాసానికి మందు ఆనందం!
హాస్యానందం తోనే సాధ్యం!
చందాదారులుగా చేరండి. నవ్వుని మీ స్వంతం చేసుకోండి!

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# PRIYANKA PANDA
## DESIGNER STUDIO



One stop shop for
your designer wear
Women ✤ Men ✤ Kids

**Designing & Stitching**

Call: +919959222411.
email: labelpriyankapanda@gmail.com

Hasyanandam March -2025 RNI No. APTEL 08387/01/1/2003-TC

